## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

సంపుటి:04 | సంచిక:323 | గురువారం జూన్ 25, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





# తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై సిఎం రేవంత్ సమీక్ష

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు

### సమీక్షలో పాల్గొన్న మంత్రులు, అధికారులు





జలసౌధలో తుంగభద్ర ప్రాజెక్టు, ఆర్డీఎస్, అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఇటీవల కర్నాటక వివిధ ప్రాజెక్టును కడుతున్నట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో తుంగభద్ర జలాల్లో మన వాటా విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ క్రమంలో సిఎం దీనిపై సమీక్షించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, ఇరిగేషన్ సెక్రెటరీ శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. తుంగభద్ర పైన నీటిపారుదల శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు..రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న ఆందోళన నెలకొంది. రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ. 85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఆర్డీఎస్ చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు సరిగా అందని పరిస్థితి ఉంది. కర్ణాటక తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా 1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయి. తుంగభద్ర జలాలను కర్ణాటక ఇష్టారాజ్యంగా వినియోగించకుండా బచావత్ ట్రిబ్యునల్ అనేక నిబంధనలను కృష్ణా అవార్డులో పొందుపరచింది.

పేజి 2లో ▶

# రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు

- కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆగమైన రాష్ట్రం
- జిల్లా ప్రాజెక్టులపై మంత్రుల నిర్లక్ష్యం
- సత్తుపల్లి పర్యటనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. బుధవారం సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు. సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు.



# కులచిచ్చు రాజకీయాలు గొడ్డలి పార్టీ నైజం

- పవన్ కళ్యాణ్ లక్ష్యంగా కుట్రలు చేస్తున్నారు
- అబద్దాలు ఆడడం గొడ్డలి పార్టీకి అలవాటుగా మారింది
- లడ్డూ ప్రసాదం విషయంలో ఘాతుకాలు చేశారు
- విధ్వంసమే విజన్.. ఫేక్ ప్రచారమే విధానం
- ప్రాజెక్టులు తెచ్చి ఫ్యాక్షన్ అంతం చేసింది కూటమి ప్రభుత్వమే

పత్తికొండ, జూన్ 24 : కన్నార్పకుండా అబద్దాలు ఆడడం, కుల చిచ్చు రాజేసి రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీకి అలవాటుగా మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. జొన్నగిరిలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రంలో జరుగుతున్న వివిధ రాజకీయ పరిణామాలపై ఆయన మాట్లాడారు.

పేజి 2లో ▶

# సాయిబాబా భక్తుల మనోభావాలను గౌరవిస్తాం

- దుష్ప్రచారాన్ని నమ్మవద్దు
- నేను వ్యక్తిగతంగా సాయిబాబా భక్తుడిని
- ఎవరి విశ్వాసాన్ని తక్కువ చేయలేదు
- టీటీడీ భజన మందిరాల నిధులకు నిబంధనలు ఉన్నాయి
- మనోభావాలు దెబ్బతింటే మన్నించమని కోరుతున్నాను



2లో

# అంతా కలిసి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధిద్దాం

- సమాజంలో మార్పు కోసమే విద్యాశాఖ ఎంపిక
- సంస్కరణలు పూర్తి, బోధనపైనే టీచర్లు శ్రద్ధ పెట్టాలి
- సమస్యలు ఉంటే లీప్ యాప్ ద్వారా చెప్పొచ్చు
- వచ్చేనెలలో పేరెంట్ -- టీచర్ మీటింగ్ లు
- పిల్లలు బాగా చదవకపోతే నాకు మైనస్ మార్కులు



2లో

# రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి



2లో

# ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు

**బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే**

**ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతున్నాం**

**ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం**

**మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, తుమ్మల**



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు. బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు.

పేజి 2లో ▶



# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత

- కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 4.51 లక్షల ఇళ్లు పూర్తి
- డయల్ యువర్ ఎమ్మెల్యే ద్వారా ప్రజలతో మంత్రి సంభాషణ
- డిసెంబర్ నాటికి మరో 4 లక్షల ఇళ్ల నిర్మాణంపై దృష్టి
- నూజివీడు ట్రాఫిక్ సమస్యకు రింగ్ రోడ్డు పరిష్కారం
- ఆధిపత్య రాజకీయాలు, అరాచకాలను సహించేది లేదు

2లో

# రైతుబంధు విషయంలో మరోసారి దగా

- కుసుమ్ పథకంలో వేయికోట్ల మోసం
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి



2లో

## బీజేపీని జయించగల భావజాలమేదీ?

'కాంగ్రెస్ పరాన్నజీవి, ఇతర పార్టీలపై ఆధారపడి అది మనుగడ సాగిస్తోంది. అవసరం తీరిపోగానే వాటిని వదుల్చుకుంటుంది' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొద్ది రోజుల క్రితం వ్యాఖ్యానించారు. తమిళనాడులో డీఎంకేను వదిలిపెట్టి సినీనటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకేతో కాంగ్రెస్ చేతులు కలపడాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారు. అయితే గత కొద్ది రోజులుగా సంభవిస్తోన్న పరిణామాలను చూసిన తర్వాత 2029 ఎన్నికల నాటికి ఇండియా కూటమిలో ఎన్ని పార్టీలు ఉంటాయో, మోదీ నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్‌లో ఎన్ని పార్టీలు ఉంటాయో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పలు ప్రాంతీయ పార్టీలు అస్తిత్వ పరీక్షలో పడ్డాయి. అవి తమ దారి ఏదో తేల్చుకోవల్సివుంది. అయితే అందుకు వాటికి ఎక్కువ సమయం లేదు.

ఈ నేపథ్యంలో.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య ముఖాముఖి పోటీ ఉంటుందా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ప్రాంతీయ పార్టీలు చీలిపోవడం, బీజేపీతో అవి చేతులు కలపడం గురించి కాంగ్రెస్ పెద్దగా కలవరపడుతున్నట్లు కనిపించడం లేదు. నిజానికి చాలా ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ రాజకీయ స్థలాన్ని ఆక్రమించినవే. పార్లమెంటు ఉభయ సభల్లో తన సంఖ్యా బలాన్ని పెంచుకోవడానికి బీజేపీ యుద్ధ ప్రాతిపదికన అమలు పరుస్తున్న వ్యూహాలను కూడా కాంగ్రెస్ అంత తీవ్రంగా పరిగణించడం లేదు. 2029 నాటికి బీజేపీతో ముఖాముఖి తలపడాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ అడుగులు వేస్తున్నట్లు కనపడుతోంది. ముఖ్యంగా దేశంలో యువతను తమవైపు ఎలా సమీకరించాలా అన్న ఆలోచనే కాంగ్రెస్‌లో కనపడుతోంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ నిశ్చితంగా ఒక అజెండా ప్రకారం పనిచేస్తున్నట్లు కనపడదు. కులగణన, సామాజిక న్యాయం, రిజర్వేషన్లపై నిన్నటి వరకూ దృష్టి సారించిన కాంగ్రెస్ ఇప్పుడు యువతలో పెరుగుతున్న ఆందోళనను గమనించి వారిని తమ వైపునకు తిప్పుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. రాజస్థాన్‌లోని కోటలో 'ఛాత్రోంకీ గూంజ్' పేరిట భారీ ర్యాలీని ఏర్పాటు చేసింది. ఆ ర్యాలీలో వేలాది యువతీ యువకులను ఉద్దేశించి రాహుల్‌గాంధీ ప్రసంగించారు. కాక్రోచ్ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రాబల్యం కూడా యువతను ఆకట్టుకునేందుకై రాహుల్‌గాంధీ దృఢసంకల్పంతో పూనుకోవడానికి కారణం కావచ్చు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అనేక రాష్ట్రాల్లో అధిక సంఖ్యలో మహిళలు, యువత, ముఖ్యంగా తొలిసారి నమోదు చేసుకున్న ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపారని అనేక అధ్యయనాలు తెలిపాయి. 2029 నాటికి ఈ పరిస్థితి మారుతుందా? యువతలో, మహిళల్లో కాంగ్రెస్ కోల్పోయిన పట్టు తిరిగి సాధించగలుగుతుందా? ఇది ఆ పార్టీ భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమైనది.

అయితే లోక్‌సభలో, రాజ్యసభలో సీట్లు పెంచుకోవడానికి, అనేక పార్టీలను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి బీజేపీ చేస్తోన్న తీవ్ర ప్రయత్నాలను తేలికగా కొట్టి పారేయడానికి వీలులేదు. ఆరెస్సెస్ నేత ఒకరు చెప్పినదాని ప్రకారం, బీజేపీకి హిందూత్వ అజెండా అత్యంత ప్రధానమైనది. 2029లో మళ్లీ గెలవడమే కాకుండా మరికొన్ని దశాబ్దాలపాటు అధికారంలో ఉన్నప్పుడే ఆ అజెండాను నెరవేర్చుకునేందుకు ఆస్కారం ఉంటుంది.

ఈ అజెండాలో భాగంగానే దేశవ్యాప్తంగా అనేక ప్రాంతీయ పార్టీలపై బీజేపీ దృష్టి సారించింది. జనతాదళ్(యు), తృణమూల్ కాంగ్రెస్, శివసేన, ఎన్సీపీలను పూర్తిగా కైవసం చేసుకునేందుకు వేగంగా పావులు కదుపుతోంది. తమిళనాడులో డీఎంకే, జార్ఖండ్‌లో జేఎంఎం, తెలంగాణలో బీఆర్ఎస్, ఢిల్లీలో ఆప్ ఇప్పుడు తమ దారి ఎటువైపో నిర్ణయించుకోవాల్సిన విషమ పరీక్షలో ఉన్నాయి.

తమ అజెండా పూర్తి కావాలంటే అనేక పార్టీలను నయానో, భయానో తమవైపు తిప్పుకోవడమే బీజేపీ అనుసరిస్తున్న వ్యూహం.

## రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురంలో బుధవారం ఆలయ బ్రహ్మోత్సవాల్లో మంత్రి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా దేవాలయం నుండి కల్యాణ మండపం వరకు మంత్రి మేళతాళాలతో ఊరేగింపుగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జమదగ్ని మహర్షి వారి దివ్య కల్యాణ మహోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ పద్మ, ఎంపీడీఓ వేద రక్షిత, ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఈఓ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్ పాల్గొన్నారు.

## రైతుబంధు విషయంలో మరోసారి దగా

మొదటి పేజీ తరువాయి

రైతుబంధు విషయంలో మరోసారి మోసం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారంపై విరుచుకుపడ్డారు. వానా కాలం రైతుబంధు వేస్తామని కొత్త డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. యాసంగి మీ తాత ఇస్తాడా? అంటూ చురకలు అంటించారు.

కేసీఆర్ హయాంలో ఇచ్చిన రైతు బంధును సక్కగా ఇచ్చినా కూడా రూ.30 వేల కోట్లు ఇంకా తెలంగాణ రైతులకి బాకీ ఉన్నావని విమర్శించారు. తెలంగాణ రైతులు రేవంత్ రెడ్డి మోసాలను గమనించాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న సర్ కార్యక్రమం ముగిసిన తరువాత ఎన్నికలకు వెళ్లనున్న దృష్ట్యా వానాకాలం రైతు బంధు వేస్తామని నాటకాలాడుతున్నారని, వానాకాలం, యాసంగి కాలం ఇవ్వాల్సిన బాకీని ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి బ్యాంకును కూడా బ్లాక్ మెయిల్ చేసే మొనగాడని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న పాలనపై, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాలపై ఆయన పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలను పక్కనబెట్టేసిందని జగదీష్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో స్కామ్‌లు తప్ప స్కీమ్‌లు లేవని విమర్శిస్తూ.. ముఖ్యంగా 'కుసుమ్' పథకంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయల భారీ కుంభకోణం జరిగిందని పేర్కొన్నారు. ఈ స్కామ్‌లో కొందరు పెద్దల పేర్లు వినపడుతున్నాయని, దీనిపై రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తక్షణమే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలపై స్పందిస్తూ.. పీసీసీ చీఫ్ పదవికి ఎసరు పెడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. మెట్రో ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనంటూ చేస్తున్న ప్రచారాన్ని జగదీష్ రెడ్డి తిప్పికొట్టారు. నిజానికి మెట్రో విషయంలో బీజేపీ , 'హైబ్రిడ్ కాంగ్రెస్' ఒక్కటయ్యాయనే విషయం స్పష్టంగా తేలిపోయిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీతో జట్టు కట్టారని విమర్శించారు. చంద్రబాబు, మోదీ ఆలోచనల నుండి పుట్టిన ఒక క్రాస్ బ్రీడ్, హైబ్రిడ్ సీఎం ప్రస్తుతం రాష్ట్ర పాలన సాగిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ, జాతీయ బ్యాంకులను భయపెడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేయబట్టే.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా ఇతర కేంద్ర మంత్రులతో రేవంత్‌కు సమావేశాలు ఏర్పాటు చేయిస్తున్నారని అన్నారు. దీన్ని బట్టి చూస్తే కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి పీఏ లాగా పని చేస్తున్నారా? అనే అనుమానం కలుగుతోందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలకు ప్రభుత్వం ఎందుకు అంతలా భయపడుతోందని ఆయన ప్రశ్నించారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణలో పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేయడంపై జగదీష్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణలోనే కాదు, దేశంలో ఎక్కడైనా తమ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు.

## అంతా కలిసి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధిద్దాం

మొదటి పేజీ తరువాయి

**మోపిదేవి, జూన్ 24:**

సమాజంలో మార్పు తెచ్చేందుకే తాను అత్యంత కఠినమైన విద్యాశాఖను ఎంచుకున్నానని రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగం దాతల సహకారంతో రూ.1.4 కోట్లతో నూతనంగా నిర్మించిన జెడ్పీ హైస్కూలు భవనాలను ఆయన ప్రారంభించారు. దేశంలోనే ఆదర్శవంతంగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావడమే తన ధ్యేయమని స్పష్టం చేశారు.

**బోధనపైనే శ్రద్ధ**

గత రెండేళ్లలో విద్యావ్యవస్థలో సంస్కరణలన్నీ పూర్తి చేశామని, ఇక ఉపాధ్యాయులంతా పూర్తిగా ఫలితాలపైనే శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామని, అభ్యసనా ఫలితాల మెరుగుదలపై టీచర్లు దృష్టి పెట్టాలన్నారు. రోజువారీ విధినిర్వహణలో సమస్యలు ఉంటే లీప్ యాప్ ద్వారా నేరుగా తనకు తెలపవచ్చన్నారు. వచ్చేనెల 16, 17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా పేరెంట్ -- టీచర్ మీటింగ్ లు నిర్వహిస్తామని తెలిపారు.

**భవిష్యత్తు మీపైనే**

విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధిస్తే ముఖ్యమంత్రి తనకు మంచి మార్కులు వేస్తారని, చదవకపోతే మైనస్ మార్కులు వేస్తారని, తన భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందని మంత్రి చమత్కరించారు. దాతల సహకారంతో అద్భుత భవనాలు వచ్చాయని, విద్యార్థులు కష్టపడి చదివి పాస్ పర్సంటేజి పెంచాలన్నారు. త్వరలోనే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్స్, బూట్లు అందజేస్తామని, వెనుకబడిన పిల్లల కోసం కంటెంట్ వీడియోలు, బ్రిడ్జి కోర్సు మెటీరియల్ ఇస్తామని తెలిపారు.

**దాతలకు సత్కారం**

పాఠశాల నిర్మాణానికి సహకరించిన భ్రమరాంబిక ప్రాసెసింగ్ కంపెనీ చైర్మన్ కామరాజుగడ్డ బాల వెంకట సత్య ప్రసాద్ తో పాటు పలువురు దాతలను మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, కలెక్టర్ డీకే బాలాజి, ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి

**విజయవాడ, జూన్ 24 :**

రాష్ట్రంలో నూజివీడు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో ఆయన నూజివీడు నియోజకవర్గ ప్రజలతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజల సమస్యలను ఓర్పుగా ఆలకిస్తూ, వాటి పరిష్కారానికి అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు.

**గృహ నిర్మాణ ప్రగతి**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఇప్పటివరకు 4.51 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని మంత్రి తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి మరో 4 లక్షల పీఎంఏవై (అర్బన్) ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన సుమారు 10 లక్షల ఇళ్ల దరఖాస్తుల్లో ఇప్పటికే 8 నుంచి 9 లక్షల మంది అర్హులను గుర్తించామని, వారికి కూడా త్వరలోనే ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.

**నూజివీడు అభివృద్ధి**

నూజివీడు పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రింగ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిధులు విడుదలయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. మామిడి రైతుల సమస్యలను పరిష్కరిస్తూ కవర్ల పంపిణీ, పంట బీమా వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం నివాసయోగ్యం కాని ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు ఇచ్చిందని విమర్శిస్తూ, ప్రస్తుత లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు.

**ప్రశాంత వాతావరణం**

నూజివీడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆధిపత్య రాజకీయాలు, అరాచకాలు, విధ్వంసక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని మంత్రి హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం యువతను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య పూర్తి సమన్వయం ఉందని, నామినేటెడ్ పదవుల భర్తీని పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. చిన్నపాటి లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దుతామని పేర్కొన్నారు.

## ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## కులచిచ్చు రాజకీయాలు గొడ్డలి పార్టీ నైజం

మొదటి పేజీ తరువాయి



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై గొడ్డలి పార్టీ నేతలు పనిగట్టుకుని కుట్రలు పన్నుతున్నారని, ప్రతి ఘటనకూ కులం రంగు పూసి విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.

**దేవాలయాల పవిత్రత**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేలా గత ప్రభుత్వంలోని పాలకమండలి కల్తీ నెయ్యిని వాడిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. లడ్డూ ప్రసాదం విషయంలో గత పాలనలో చేసిన ఘాతుకాలు బయటపడ్డాయని, ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టేందుకు ఆ పార్టీ నాయకుడు దేవాలయాల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**ఉద్యోగులకు మేలు**

గత పాలకులు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా డీఎస్సీ నియామకాలపై బురద చల్లుతున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. తమ ప్రభుత్వం హామీ ఇవ్వకున్నా 10,800 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీమ్ కు తీసుకువచ్చిందని, దీనివల్ల ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. గొడ్డలి పార్టీ యువకులను చెడు మార్గం పట్టించి రాజకీయ అవసరాలకు వాడుకుంటోందని విమర్శించారు.

**ప్రాజెక్టుల నిర్మాణం**

రాయలసీమకు ప్రాజెక్టులు తెచ్చి ఫ్యాక్షన్ అంతం చేసింది ప్రజా ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కనీసం ప్రాజెక్టు గేట్లకు మరమ్మత్తులు చేయించలేని వారు ఇరిగేషన్ లిఫ్ట్ ల గురించి మాట్లాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతోందని, కర్ణాటకతో కలిసి తుంగభద్రకు కొత్త గేట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. గొడ్డలి పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడతామని పేర్కొన్నారు.

## సాయిబాబా భక్తుల మనోభావాలను గౌరవిస్తాం

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, జూన్ 24 :**



సాయిబాబా ఆలయాల విషయంలో తాను చేసిన వ్యాఖ్యలను కొంతమంది వక్రీకరించి, సాయిబాబా భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేయడం బాధాకరమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. నా వ్యాఖ్యల ఉద్దేశాన్ని పూర్తిగా పక్కనబెట్టి కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తాను ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**వ్యక్తిగత భక్తి**

తాను వ్యక్తిగతంగా సాయిబాబా భక్తుడినని మంత్రి తెలిపారు. ప్రతిరోజూ ఉదయం పూజా మందిరంలో వివిధ దేవతామూర్తులతో పాటు గురుపీఠంపై కొలువై ఉన్న షిర్డీ సాయిబాబా స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించిన తర్వాతే దినచర్యను ప్రారంభిస్తానని చెప్పారు. సాయిబాబా పట్ల తనకు అత్యంత గౌరవం, భక్తి ఉన్నాయని, తన వ్యాఖ్యల వల్ల ఏ ఒక్క భక్తుని మనోభావాలు దెబ్బతిని ఉంటే హృదయపూర్వకంగా మన్నించమని కోరారు.

**ప్రభుత్వ విధానం**

రాష్ట్ర ప్రభుత్వం గానీ, దేవాదాయ శాఖ గానీ, తిరుమల తిరుపతి దేవస్థానాలు గానీ ఎవరిపైనా వివక్ష చూపడం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా ఆరాధించే మహనీయులను కించపరచే ఉద్దేశం తమకు లేదన్నారు. సాయిబాబా పట్ల కోట్లాది మంది భక్తులకు అపారమైన విశ్వాసం ఉందని, ఆ విశ్వాసాన్ని తాము పూర్తిగా గౌరవిస్తామని తెలిపారు. సాయిబాబా ఆలయాల్లో పూజలు హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా జరుగుతున్నాయన్నారు.

**ట్రస్టు నిబంధనలు**

టీటీడీ ఆధ్వర్యంలో చేపడుతున్న 5,000 భజన మందిరాలు నిర్మాణ కార్యక్రమానికి ఒక నిర్దిష్ట లక్ష్యం ఉందని మంత్రి తెలిపారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ, ప్రచారం మరియు గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ హిందూ దేవాలయాల నిర్మాణమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు. నిధుల విడుదల టీటీడీ రూపొందించిన మార్గదర్శకాలు, శ్రీవాణి ట్రస్టు నిబంధనల ప్రకారమే జరుగుతోందని, సాయిబాబా ఆలయాలకు ఈ పథకం కింద నిధులు ఇవ్వకపోవడం అంటే వారిని అవమానించడం కాదని తెలిపారు.

## తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై సిఎం రేవంత్ సమీక్ష




అయినప్పటికీ ఆ నిబంధనలు ఖాతరు చేయకుండా, ఎటువంటి అనుమతులు లేకుండా బ్రిడ్జి కం బ్యారేజీలను, ఎత్తిపోతల పథకాలను నిర్మించడానికి పూనుకుందన్న ప్రచారం ఉంది. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరం ఉందని గ్రహించిన సిఎం వీటిపై ఆరా తీసారు. దీంతో మంత్రులు, అధికారులతో ఆయన సమీక్షించారు. ఇదిలావుంటే తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు మాజీమంత్రి హరీష్ రావు సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు.

# బెంజ్ కార్లలో కాదు బడుగు బలహీనుల గుండెల్లో తిరిగే నాయకుడు ఆది శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి జూన్24**

ప్రభుత్వ విప్ మచ్చలేని నాయకుడుప్రజల మనిషిపై దుష్ప్రచారం తగదు జిల్లా జనరల్ సెక్రటరీ తుమ్ జలపతికాకతీయ వేములవాడ రాజకీయంగా ఎదుర్కోలేకనే వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై ప్రతిపక్ష పార్టీలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని జిల్లా జనరల్ సెక్రటరీ తుమ్ జలపతి అన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ సామాన్య కుటుంబం నుంచి వచ్చి ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని అన్నారు ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి అవుతూ వారి విశ్వాసాన్ని సంపాదించుకున్న వ్యక్తిపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారుప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మచ్చలేని నాయకుడని పదవి వచ్చిన తర్వాత ప్రజలకు దూరమయ్యే నాయకుడు కాదని పేర్కొన్నారు బెంజ్ కార్లలో తిరుగుతూ ప్రజలను దూరం నుంచి చూసే నాయకుడు కాదని సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి




కృషి చేసే నాయకుడని అన్నారుప్రజల గడప వద్దకు వెళ్లి వారి బాధలను వినే నాయకుడిపై అసత్య ప్రచారాలు చేయడం బాధాకరమన్నారు అధికారాన్ని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి పనిచేసే వ్యక్తి ఆది శ్రీనివాస్ అని పేర్కొన్నారు ప్రజల ప్రేమ ఆదరణతో ఎదిగిన నాయకుడిని రాజకీయ కుట్రలతో దెబ్బతీయడం సాధ్యం కాదన్నారుఇటీవల వెలుగులోకి వచ్చిన ధాన్యం అక్రమ రవాణా కేసుతో ఆది శ్రీనివాస్‌కు ఎలాంటి సంబంధం లేకపోయినా కావాలనే ఆయన పేరును ఈ వ్యవహారంలోకి లాగేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు ఒక వ్యక్తికి కాంగ్రెస్‌తో సంబంధం ఉందనే కారణంతో ప్రభుత్వ విప్‌ను ఆ కేసుతో ముడిపెట్టడం సరైంది కాదని స్పష్టం చేశారుచట్టం ముందు ఎవరూ అతీతులు కారని ఎవరైనా తప్పు చేసి ఉంటే దర్యాప్తు సంస్థలు తమ పని తాము చేసుకుంటాయని అన్నారు అయితే రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాప్రతినిధులపై తప్పుడు ప్రచారం చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారుప్రజల్లో ఆది శ్రీనివాస్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని అసత్యాలు ఎప్పటికీ సత్యాలుగా మారవని తుమ్ జలపతి పేర్కొన్నారు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన నాయకుడిని తప్పుడు ఆరోపణలతో దెబ్బతీయలేరు నిజాయితీ సేవాభావమే ఆది శ్రీనివాస్ బలం అని అన్నారు ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని నిజం చివరకు గెలుస్తుందని పేర్కొన్నారు.

# అయోధ్యరామాలయంలోజరిగిన అక్రమాలతో రాముని పరువు పోయిందనే దుష్ప్రచారాన్ని తీవ్రంగాఖండి స్తున్న రామ భక్తులు.

**జన సముద్రం న్యూస్ జూన్ 24 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

త్రేతా యుగం నాటి చరిత్ర అనంతరం వేలాది సంవత్సరాలు గడిచిపోయాయి. హిందుస్థాన్ గా ప్రఖ్యాతి చెందిన మన భారత దేశంలో మర్యాద పురుషోత్తము డైన శ్రీరామచంద్రుడు జన్మించిన పుణ్యభూమిలో కోట్లాదిమంది ఆరాధించే శ్రీరాముని కి తాను జన్మించిన అయోధ్యలో ఆలయం లేకపోవడంతో కోట్లాదిమంది భారతీయులు ఆవేదన కు గురయ్యారు. అయోధ్యలో ఆలయ నిర్మాణం కోసం పాదయాత్రలు, రథయాత్రలు, ఇంకా అనేక శాంతియుత ఉద్యమాలు జరిగాయి. ఎట్టకేలకు అత్యున్నత న్యాయస్థానాల తీర్పులతో, దాతల, భక్తుల సహాయ సహకారాలతో అయోధ్యలో సర్వాంగ సుందరమైన దేవాలయ నిర్మాణం జరిగింది. దీంతో భారతీయులు ఆనందోత్సాహాలతో ఉత్సవాలు జరుపుకున్నారు. దేశం నలుమూలల



నుండిలక్షలాదిమంది భక్తులు ప్రతినిత్యం అయోధ్య బాల రాముని దర్శనం చేసుకుంటున్నారు. తద్వారా ఆనంద తన్మయత్వం పొందుతున్నారు. ఆలయ నిర్మాణానికి వందల కోట్ల రూపాయలు ఖర్చులు కాగా, సందట్లో సడేమియాగా కొద్దిమంది అవినీతి జలగలు కోట్లాది రూపాయలు ప్రక్కదారి పట్టించినట్లు విమర్శలు కూడా వస్తున్నాయి, అవినీతిపరుల అక్రమాల వల్ల అయోధ్యరాముని పరువు పోతోందని, నాస్తిక, హేతువాదు లు, కుహానా లౌకిక వాదులు ప్రకటనలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, భద్రాద్రి రామభక్తులు తెలిపారు. నేరస్తులకుశిక్షలు పడితే ఆనేరాలు చేసిన వాళ్ళకే పాపం అంటుంది కానీ న్యాయస్థానాలకు ఏ విధమైన సంబంధశీ ఉండనట్లే, అయోధ్యలో జరిగిన ఆర్థికఅక్రమాలకు శ్రీరాముని పై నిందలు వేస్తున్న కొన్ని మీడియా సంస్థలు మరియు సోషల్ మీడియా సంస్థల ప్రసారాలను కూడా తీవ్రంగా ఖండిస్తున్నట్లు రామ భక్తులు తెలియజేశారు. అయోధ్యలో జరిగిన ఆర్థిక అక్రమాలపై సమగ్ర విచారణకు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్ ఉన్నతమైన కమిటీని కూడా నియమించి విచారణకు సమయం కూడా కేటాయించారని, ఆ విచారణలో దోషులుగా తేలిన వారిని కఠినంగా శిక్షించాలని రామభక్తులు కోరుతున్నారు. వచ్చే యాడాది ఉత్తర ప్రదేశ్ లో ఎన్నికలు జరుగుతున్న కారణంగా, రాజకీయ పార్టీలు తమ పార్టీ ప్రాబల్యం కోసం మర్యాదా పురుషోత్తముడైన అయోధ్య రాముని ఆలయం విషయంలో రాజకీయ పార్టీలు సంయంనంతో వ్యవహరిస్తే మంచిదని ప్రజలు కోరుతున్నారు.

# ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం విజయవంతం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూన్ 24**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ ఆలోచనలతో అమలులోకి వచ్చిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ పథకం కింద నిర్వహించిన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులతో పాటు రేషన్ కార్డు కలిగిన అర్హ మహిళలకు చీరలు పంపిణీ చేయబడినవి. ప్రజల నుంచి విశేష స్పందన లభించిన ఈ కార్యక్రమం సజావుగా కొనసాగి విజయవంతంగా పూర్తయింది. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు మరియు కార్యకర్తలందరికీ నిర్వాహకులు



హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 186 మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, జనరల్ సెక్రటరీ వఖిల్ సలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హమీద్, ఫారూక్ యూసఫ్, మంద భాస్కర్, మాదిగ నర్సింగ్ రావు, ఫెడరేషన్ అధ్యక్షులు చుంకు శ్రీనివాస్, చందు, రవి,



నరసింహ, ముక్తార్, మల్లేష్, జగదీష్, అజయ్, ఉస్మాన్, బాకర్, సిద్దిక్, జావీద్, యాకూబ్, రమేష్, భీమ్‌రాజ్, కుమార్, లక్ష్మణ్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళా నాయకులు భాగ్యరాణి, జాన్వి, సునీత, పద్మ, అనిత, కాసింబీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 24, 2026:**

భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలం పుప్పల్వానిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ సర్వే అవగాహన సదస్సుకు ఎ.డి.ఎస్.ఎల్.ఆర్. శ్రీనివాస్, మండల తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సర్వే చేపట్టి ఆయా బ్లాక్ లకు పన్ను విధించడం జరుగుతుందని తెలిపారు. భూ సర్వే సమర్థవంతంగా చేపట్టడం జరుగుతుందని, ఒకసారి తప్పు జరిగితే సవరించడానికి సమయం పడుతుందని తెలిపారు. పట్టాదారులు తమ భూములకు సంబంధించి హద్దులను సమగ్రంగా చేసుకోవాలని, రికార్డుల ప్రకారం చర్యలు తీసుకోవడం



జరుగుతుందని, ఈ క్రమంలో మోకా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు సరైన పత్రాలతో సర్వేలో పాల్గొనాలని, అర్హులైన వారికి మాత్రమే సర్వే ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో బోగస్ ఉన్న వాటిని రద్దు చేయడం జరుగుతుందని, వివాదాలలో ఉన్న భూములను న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సర్వే సమగ్రంగా జరిగినట్లయితే భవిష్యత్తులో భూమి వివాదాలకు అవకాశం లేకుండా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

అంతకుముందు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి విధులలో సమయపాలన పాటించాలని సూచించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను



త్వరగా పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని కొన్నంపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను సందర్శించి అధికారులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

# కళాశాల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 24, 2026:**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని



కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సీనియర్ నాయకులు కిసాన్ మోర్చా ఎస్టి మోర్చా అధ్యక్షులుగాఎన్నిక

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిది జూన్ 24**

భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన బీజేపీ సీనియర్ నాయకులు అన్నాడీ జలపతి రెడ్డి అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన కిరణ్ నాయక్ ఈరోజు బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ని మర్యాదపూర్వకంగా కలిశారు

ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన ఇద్దరు నాయకులు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి శాలువాతో సన్మానించారు అనంతరం జిల్లా అధ్యక్షులు గోపి అన్నాడీ జలపతి రెడ్డి కిరణ్ నాయక్ లను శాలువాలతో సన్మానించి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కిసాన్ మోర్చా మరియు ఎస్టీ మోర్చా కార్యకలాపాలను మరింత విస్తృతంగా నిర్వహించి పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా సూచించారు



ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బీజేపీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు మోర్చాల నాయకులు కార్యకర్తలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 24**

ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో ఉపసర్పంచ్ ఉడుగుల యాదగిరి ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అధిక ఫీజులు వసూలు చేస్తూ పేదవాళ్లను దోపిడీ గురి చేస్తున్నారని ప్రైవేట్ పాఠశాలలు వద్దని తన కుమారున్ని ఈరోజు రాజన్నపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చేర్పించడం జరిగింది ప్రైవేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ స్కూళ్లలో చదివి అన్ని అర్హతలతో వారికి బోధించడం జరుగుతుంది అందరూ సద్వినియోగం పరచుకుంటారని ప్రైవేట్ స్కూళ్లలో వేలకు వేలు ఫీజులు కట్టి అప్పులు చేయడం కంటే ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం పరుచుకుంటారని నేను కూడా ఒక ముందడుగు వేసి మా కొడుకును ప్రభుత్వ పాఠశాలలోనే మా కొడుకును చేర్పించడం జరిగింది అలాగే గ్రామంలో నూతనంగా ప్రభుత్వ పాఠశాలలో నే




చదువుకోవాలని అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఎంతమంది వచ్చి పాఠశాలలో చేరిన వారికి గ్రామపంచాయతీలో తన సొంత డబ్బులతో ఇంటి పన్ను ఖర్చులు భరిస్తానని తను తెలియజేశారు

# అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ,

**కరీంనగర్ ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 24, 2026:**

2026-27 విద్యా సంవత్సరానికి గాను కరీంనగర్ లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్, 10వ తరగతి తెలుగు మీడియం లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల వయసు 6 నుండి 14 సంవత్సరాల మధ్య ఉండాలని, అంధ బాల బాలికలు ఉత్తర తెలంగాణ రాష్ట్ర నివాసులై ఉండాలని, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, వరంగల్ జిల్లాల వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పాఠశాలలో ఉచిత విద్య, పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫామ్, పాదరక్షలు, వసతి గృహ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు సదరం ఊ యు డి ఐ డి దివ్యాంగ ధ్రువపత్రం, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బదిలీ సర్టిఫికెట్, 2 పాస్పోర్ట్ సైజు ఫోటోలతో కరీంనగర్ లోని విజయపురి కాలనీ, మల్కాపూర్ రోడ్డులో గల ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో అందించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9701190127, 9440338424 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# భద్రకాళీ ఆలయాన్ని సందర్శించిన రాష్ట్ర ఆడిట్ శాఖ సంచాలకులు నరసింహన్





**ఎల్కతుర్తి జూన్ 24(జనసముద్రం)**

వరంగల్ మహానగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన శ్రీ భద్రకాళీ దేవస్థానం ను తెలంగాణ రాష్ట్ర ఆడిట్ శాఖ సంచాలకులు ఇ. నరసింహన్ బుధవారం ఉదయం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. నరసింహన్‌తో పాటు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పోరిక రాము, డిప్యూటీ డైరెక్టర్లు సునయన చౌహాన్, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు. ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహామండపంలో ప్రధానార్చకుల ఆధ్వర్యంలో మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆడిట్ శాఖ అధికారులు, సీనియర్ ఆడిటర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

తెలంగాణ లంబాడి, ఎరుకల, యానాది తెగల రిజర్వేషన్ స్వర్ణోత్సవ వేడుకలు

1976 సెప్టెంబర్ 18న రిజర్వేషన్ హక్కులు పొందిన లంబాడి, ఎరుకల, యానాది తెగలు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న రిజర్వేషన్ స్వర్ణోత్సవాల భాగంగా 2026 జూన్ 25 నుండి ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర ప్రారంభం కానుంది.

ఈ బస్సు యాత్రను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. గాంధీ భవన్ వద్ద ప్రారంభించనున్నారు.

యాత్ర అనంతరం మధ్యాహ్నం 12:30 నిమిషాలకు కడ్తాల మండలం మైసిగండిలో అమ్మ వారి దర్శనం నిర్వహించబడుతుంది. తదుపరి ఆమనగల్ పట్టణం లో జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారు.

అందువల్ల కల్వకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లంబాడి, ఎరుకల, యానాది గిరిజన సోదరులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అని కోరారు.



# మంచిర్యాల జిల్లాలోని ఎస్.సి. న్యాయ శాస్త్ర పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలి,

**జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 24, 2026: మంచిర్యాల**

జిల్లా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ ద్వారా 2025-26 సంవత్సరానికి జిల్లాలోని షెడ్యూల్డ్ కులములకు చెందిన న్యాయ శాస్త్ర పట్టభద్రులు శిక్షణ భృతి, న్యాయ శాస్త్ర గ్రంథాలు, ఫర్నిచర్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 39 సంవత్సరాల లోపు న్యాయ శాస్త్ర పట్టభద్రులకు 3 సంవత్సరాల పాటు న్యాయ పరిపాలనలో శిక్షణ నిమిత్తం జిల్లాలోని లా అధికారులకు అటాచ్ చేయడం




జరుగుతుందని, శిక్షణ కాలంలో నెలకు 3 వేల రూపాయల చొప్పున శిక్షణ భృతి, న్యాయ శాస్త్ర గ్రంథాలు, ఫర్నిచర్ కొనుగోలు నిమిత్తం ఒకసారి 50 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల న్యాయ శాస్త్ర పట్టభద్రులు ఆన్ లైన్ లో EPASS- https://Telanganaepass.cgg.gov.in లో జూలై 31వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు బార్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉండాలని, సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంత వాసులకు 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల ఆదాయం ఉన్నట్లు మీ -సేవా ద్వారా జారీ చేయబడిన ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సంబంధిత దరఖాస్తు, పత్రాలను సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా షెడ్యూల్డ్ కులాల శాఖ కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చని తెలిపారు.

# మైనంపల్లిపై విమర్శలు మానుకోవాలి -- కాంగ్రెస్ నాయకుడు బట్టు క్రాంతి కిరణ్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూన్ 24**

ఆనంద్‌బాగ్‌లోని మైనంపల్లి హనుమంతరావు క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బట్టు క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, మైనంపల్లి హనుమంతరావుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.
సమర్థవంతమైన నాయకుడిగా గుర్తించి గతంలో బీఆర్ఎస్ పార్టీ మైనంపల్లి హనుమంతరావుకు నగర అధ్యక్ష పదవిని అప్పగించడంతో పాటు ఎమ్మెల్యే టికెట్ కూడా ఇచ్చిందని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పార్టీకి 99 డివిజన్ల విజయాన్ని అందించిన నాయకుడు ఇప్పుడు ఎలా రౌడీ అవుతాడని ప్రశ్నించారు.
సచివాలయ నిర్మాణం, దళిత బంధు, ఈ-రేస్ తదితర



అంశాల్లో జరిగిన అక్రమాలపై మైనంపల్లి హనుమంతరావు ప్రశ్నిస్తే, బీఆర్ఎస్ నాయకులు క్రిశాంక్, ఎమ్మెల్యే వివేకానందలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. గతంలో తమ అవసరాలు, పదవుల కోసం మైనంపల్లి వద్దకు వెళ్లిన నాయకులే ఇప్పుడు ఆయనపై విమర్శలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.
నియోజకవర్గ అభివృద్ధి కోసం వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి ప్రజా సేవ చేసిన నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అని కొనియాడారు. దశాబ్దకాలంగా ఉద్యమకారులను మోసపూరిత హామీలతో మభ్యపెట్టి, ఇప్పుడు మళ్లీ తీయటి మాటలతో ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు.
మైనంపల్లి హనుమంతరావుపై మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించిన ఆయన, తెలంగాణ ఉద్యమం నుంచి ప్రజల కోసం పోరాడిన నాయకులుగా ఈ విషయాన్ని చెబుతున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పార్థసారథి, సంతోష్, జీఎన్‌వీ సతీష్ కుమార్, శ్రీకాంత్, ప్రవీణ్, అరుణ్, సయ్యద్ మబ్బు, నవీన్, రాజు, సుబ్బరాజు, శ్రీనివాస్, షేక్ అన్వర్, మహమ్మద్ హుమ్మర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రారంభోత్సవం

**మొగల్తూరు జూన్ 24 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా
మొగల్తూరు మండలం కేపీ పాలెం సౌత్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, బొమ్మిడి సునీత నాయకర్, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి



జానకిరామ్, నరసాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వాతాడి ఉమా మహేశ్వరరావు, నాగిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలను పరిశీలించిన నాయకులు నిర్వాహకులను అభినందించారు. వృద్ధుల సంక్షేమం కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. వృద్ధులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తూ సేవలందిస్తున్న ఓల్డ్ ఏజ్ హోమ్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో SIR పై TPCC వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అత్యవసర సమావేశం

**సమావేశానికి హాజరైన దీూా లు, సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు**
**ఫ్రాజజ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

ప్రధాని మోదీ ఏం చెబితే ఎన్నికల కమిషన్ అది చేస్తుంద నీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే ఎన్నికల కమిషన్ కంట్రోల్ లో ఉంటుంద నీ తెలిపారు కొన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీ సానుకూల ఓట్ల తొలగింపుతో బీజేపీకి అనుకూల ఫలితాలు వచ్చాయి అని పేర్కొన్నారు అందుకే రాహుల్ గాంధీ అప్రమత్తమై ఈ మీటింగులు పెట్టుకోమన్నారుమన దేశంలో 543 ఎంపీ లలో 300 మంది కాంగ్రెస్ గెలిస్తేనే రాహుల్ ప్రధాని అవుతార నీ ఇప్పుడు ప్రజల పక్షాన రాహుల్ గాంధీ పార్లమెంట్ లో కొట్లాడుతున్నారుకానీ రాహుల్ ప్రధాని అవుతేనే ఈ ఓట్ల



పంచాయతీ ఒడుస్తుందిరాహుల్ గాంధీ గెలిస్తే దుర్మార్గమైన పాలన ఆగిపోతుంది...మంచి పాలన మొదలవుతుందని కాంగ్రెస్ ఓట్లను తొలగించడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను అడ్డుకోండి- సంగారెడ్డి నియోజకవర్గంలోని 282 మంది బి.ఎల్.ఏలు, ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు - ఎమర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేసి "సర్" ప్రక్రియపై చర్చించిన జగ్గారెడ్డి- ఈనెల 25 నుండి జరిగే ఓటర్ల సవరణపై అందరూ అప్రమత్తంగా ఉండాలి.. ఓటర్లకు భద్రత కల్పించాల్సిన బాధ్యత మీదే.. అని వెల్లడించారు - మళ్ళీ జూలై 6వ తేదీన ఈ విషయంపై లోతుగా చర్చిద్దాం- "సర్" ప్రక్రియ ముగిసేవరకు 4 సార్లు సమావేశాలు ఏర్పాటు చేసుకుందాం అని తెలిపారు - ప్రతీ మీటింగులోనూ బి.ఎల్. ఏ లు, ఇంచార్జ్ లు, గెలిచిన, ఓడిన సర్పంచ్ లు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు పాల్గొనాల్సిందే - 282 మంది ఎక్శ్రీఖ లు, ఇంచార్జ్ లు ఫుల్ టైం కేటాయించాలనీ - మీకు ఇచ్చిన కార్డులు జాగ్రత్తగా కాపాడుకోండి. మీకు తగిన గుర్తింపు ఉంటుంది. మీ పని తీరు ఆధారంగానే ఈ గుర్తింపు ఉంటుందని మరవద్దు. : జగ్గారెడ్డి అన్నారు - ఈ సమావేశానికి హాజరైన డిసిసి అధ్యక్షురాలు, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల, పార్లమెంట్ ఇంచార్జ్ ప్రీతం, దయాకర్

# ఒక్క ఎకరాకు నీళ్లు రాలేదు కానీ అప్పుల భారం మాత్రం పెంచారు

**•ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

కేటీఆర్, హరీష్ రావుల వాలకం చూస్తుంటే వెనకటి సినిమాల్లో ఉండే "సాఫ్ట్ విలన్స్" గుర్తొస్తున్నార నీ మండిపడ్డారు ఎవరైనా మంచి పని చేస్తుంటే పాడు చేసే రకం వీళ్ళు అని తొమ్మిదిన్నర ఏళ్ల అధికారంలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి కొంప ముంచార నీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా సరిదిద్ది పట్టాలెక్కిస్తోంద నీ అన్నారు జగన్మోహన్ రెడ్డికి నీళ్లను ధారదత్తం చేసి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని మీ స్వార్థం కోసం కొత్త ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు గోదావరిలో ముంచార నీ ఆరోపించారు ఒక్క ఎకరాకు నీళ్లు రాలేదు కానీ అప్పుల భారం మాత్రం పెంచార నీ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 70 టీఎంసీల అష్యూర్డ్ వాటర్ తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు హైదరాబాద్ మెట్రోను మొదలుపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు మేము స్టార్ట్ చేస్తే మీరు వచ్చి సగంలో ఆపేశార నీ తొమ్మిదిన్నర ఏళ్లు అధికారంలో ఉండి ఫస్ట్ ఫేస్ కూడా పూర్తిగా కట్టలేకపోయిన మీకు మమ్మల్ని అడిగే మొఖం




ఎక్కడిది? ఎల్ అండ్ టీ సంస్థ నష్టం వస్తుందని చేతులెత్తేస్తే రేవంత్ రెడ్డి గారు దాన్ని తెలంగాణ ప్రజల ఆస్తిగా మార్చారు కేవలం ఐటీ కారిడార్‌కే పరిమితం చేయకుండా అత్యధిక రద్దీ ఉండే ఓల్డ్ సిటీ మీదుగా మెట్రోను రీ-అలైన్ చేశార నీ తెలిపారు అప్పుడే అది సామాన్యులకు ఉపయోగపడి లాభాల్లోకి వస్తుంది రేవంత్ రెడ్డి ఎకనామిక్ అడ్వైజర్లతో, ఆర్బీఐ గవర్నర్‌తో మాట్లాడి కొత్త ఫైనాన్షియల్ మెకానిజం తెచ్చార నీ అన్నారు మీలాగా 11 శాతం వడ్డీకి కాకుండా ఐఆర్ఎఫ్సి ద్వారా 4 శాతం కంటే తక్కువ వడ్డీతో నిధులు తెస్తున్నాం అని రేవంత్ రెడ్డి కేంద్రాన్ని సూటిగా నిలదీశార నీ తెలిపారు అహ్మదాబాద్, ముంబై మీద చూపిస్తున్న ప్రేమ హైదరాబాద్ మీద కూడా చూపించాలని డిమాండ్ చేశారు దానికి స్పందించి కిషన్ రెడ్డి కేంద్ర మంత్రులు కలిసి ఫెడరల్ స్ఫూర్తితో చర్చలు జరుపుతున్నార నీ కేటీఆర్ ఎందుకు ఓర్వలేకపోతున్నారు? ఎల్ అండ్ టీ నుంచి ఆస్తి ప్రభుత్వానికి బదిలీ అయితే రేవంత్ రెడ్డి కుటుంబానికి ఏం సంబంధం? మూసీ ప్రక్షాళనకు ఇంకా డీపీఆర్ కూడా కాకముందే లక్షల కోట్ల అవినీతి అని అబద్ధాలు చెబుతున్నార నీ దుయ్యబట్టారు మీకు మెదడు మోకాళ్లలో ఉందా? కాళేశ్వరం బురదలో మీరు కూరుకుపోయారు కాబట్టి మా మీద బురద చల్లితే అందరం సమానం అనుకుంటున్నారా? కాంగ్రెస్ నేషనల్ పార్టీ మా పైన హెడ్ మాస్టర్ లాంటి హైకమాండ్ ఉంటుంద నీ కేటీఆర్ గారు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకోవడం కేవలం తాను ముఖ్యమంత్రి కుర్చీ ఎక్కడానికి మాత్రమే అవకాశం వస్తే చెల్లెల్ని గెంటేసినట్లు తండ్రిని కూడా పక్కకు తప్పుతావ నీ తెలిపారు గతంలోనే నువ్వు సీఎం కావాలని కేసీఆర్ మీద సైకలాజికల్ ప్రెజర్ పెట్టి పేపర్లలో స్టేట్మెంట్లు ఇప్పించిన చరిత్ర నీది మేము ఫార్మా సిటీని కాలుష్యం లేకుండా భారత్ ఫ్యూచర్ సిటీగా మారుస్తున్నాం అని పేర్కొన్నారు మీరు 11 ఎకరాలు తీసుకురాలేకపోయారు మేము డిఫెన్స్ నుంచి 83 ఎకరాల భూమిని తెచ్చి ఎలివేటెడ్ కారిడార్లు కడుతున్నాం అని వెల్లడించారు మూసీ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టును నిర్మిస్తున్నాం మా ప్రభుత్వం పేద పిల్లల కోసం అమెరికా, యూరప్ స్థాయి తెలంగాణ పబ్లిక్

## గోదాములుగా మార్చబడిన రైస్ మిల్లులు స్వాధీనం,

**మంచిర్యాల జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 24, 2026: మంచిర్యాల**

జిల్లాలో స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ కు గోదాములుగా మార్చి అందించిన రైస్ మిల్లులను స్వాధీన పరుచుకుని సీల్ వేయడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ కు కేటాయించిన జిల్లాలోని హాజీపూర్ మండలం లో గల




రాజరాజేశ్వర మిల్, గోదాము, జయలక్ష్మి మిల్, సాయి మణికంఠ మిల్ లను మండల తహసిల్దార్ పుష్పలత, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో ముందస్తుగా స్వాధీన పరచుకుని తాళం వేసి సీల్ వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్య : ఎంఈఓ కొమరం నాగయ్య.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి , జూన్ 24.**

**- పోతురెడ్డిపల్లి గ్రామంలో ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం.**

పినపాక మండలం, పోతురెడ్డిపల్లి గ్రామంలో ప్రీ ప్రైమరీ పాఠశాలను ఘనంగా ప్రారంభించారు. పిల్లలకు చిన్న వయసు నుంచే నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ప్రీ ప్రైమరీ సెక్షన్‌ను స్థానిక సర్పంచ్ చందర్ రావు, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కొత్తగా



నిర్మించిన తరగతి గదులు రంగురంగుల చిత్రాలతో, ఆటపాటలకు అనువైన సామగ్రితో ఆకర్షణీయంగా తీర్చిద్దారు. చిన్నారులు సురక్షితంగా, ఆనందంగా చదువుకునేందుకు మరుగుదొడ్లు, తాగునీరు, ఆట స్థలం వంటి సౌకర్యాలు కల్పించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన అధికారులు "3 నుంచి 5 సంవత్సరాల వయసు పిల్లలకు ఆట ద్వారా నేర్చుకునే పద్ధతిలో విద్య బోధిస్తాం. ప్రీ ప్రైమరీ చదువు వల్ల పిల్లల మానసిక, శారీరక వికాసం పెరుగుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా ఈ పాఠశాలకు పంపాలి" అని తెలిపారు.
ప్రధానోపాధ్యాయులు, ఆయాలు, అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులకు పూలతో స్వాగతం పలికి తీపి పంచారు. చిన్నారులు పాటలు పాడి, డ్యాన్స్ చేసి అందరినీ అలరించారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు హాజరై హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రీ ప్రైమరీ పాఠశాలతో పోతురెడ్డిపల్లి గ్రామ పిల్లల విద్యకు కొత్త శోభ వచ్చిందని గ్రామస్తులు అన్నారు.

## మొగల్తూరు ఎస్ఐ 2 గా సిహెచ్ జయలక్ష్మి బాధ్యతలు స్వీకరణ

**మొగల్తూరు జూన్ 24 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) -2 గా సిహెచ్ జయలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. సిహెచ్ జయలక్ష్మి గతంలో నరసాపురం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించి ప్రజలకు చేరువగా పనిచేసి మంచి గుర్తింపు



పొందారు. ప్రస్తుతం మొగల్తూరు స్టేషన్ కు బదిలీపై వచ్చిన ఆమె స్థానిక శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటూ, ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

## ప్రమాదంలో మరణించిన కోటేశ్వరావు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మండల చారిటబుల్ ట్రస్ట్

**జన సముద్రం న్యూస్, జూన్ 24 దుర్గి : పల్నాడు జిల్లా ప్రతినిధి**

దుర్గి మండల పరిధిలోని ఓబులేసుని పల్లె గ్రామానికి చెందిన బొజ్జ కోటేశ్వరరావు జూన్ 9వ తారీఖున పోలపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదంలో డీసీఎం లారీ ఆటోని ఢీకొనగా అక్కడికక్కడే కోటేశ్వరరావు మరణించారు. తదనంతరం కోటేశ్వరావు కుటుంబం అనేక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ సతమాతమవుతున్న పరిస్థితులను గమనించిన



మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం వెంటనే మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండల రవికి సమాచారం తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి ఓబులేసుని పల్లె గ్రామానికి చేరుకొని కోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయముగా 20 వేల రూపాయలను గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. కోటేశ్వరరావు కుమారులు మండల రవిని అశ్రులు నిండిన కళ్ళతో హత్తుకొని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండవ మాట్లాడుతూ బాధను విడిచి కష్టపడి కుటుంబన్ని పోషించుకుంటూ వారి జీవిస్తున్న గ్రామానికి వారి తండ్రి గారికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె బుజ్జి గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూసమస్యలు ,కొత్త పెన్షన్ లపై కొంత అప్లికేషన్ లు వస్తున్నాయి

**మంత్రి పొన్నం ప్రభాకర్**

టీపీసీసీ సూచన మేరకు ప్రజా సమస్యల పై ముఖాముఖి కి గాంధీ భవన్ రావడం జరిగింద నీ గతంలో రేషన్ కార్డులు కావాలని వేలాది అప్లికేషన్లు వచ్చాయి.. ఇప్పుడు రేషన్ కార్డు కావాలని ఒక అప్లికేషన్ కూడా రాలేదు.. భూసమస్యలు ,కొత్త పెన్షన్ లపై కొంత అప్లికేషన్ లు వస్తున్నాయ నీ తెలిపారు తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హత కలిగిన రేషన్ కార్డులు ఇచ్చాం.. ఒక రేషన్ కార్డు కావాలని అప్లికేషన్ రాలేద నీ సన్న బియ్యం,200 యూనిట్లు ఉచిత విద్యుత్ పంపిణీ చేస్తున్నాం.. గ్యాస్ సబ్సిడీ ఇస్తున్నాం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు , నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నాం అని పేర్కొన్నారు.కొత్త పెన్షన్ పై వినతి పత్రాలు వచ్చాయి.. కొత్తగా 2 లక్షల పెన్షన్లు మంజూరు చేశాం... త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది..హైదరాబాద్ లో ఇళ్ల కోసం దరఖాస్తులు వచ్చాయి..కొత్తగా లక్ష ఇళ్లు హైదరాబాద్ లో నిర్మించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.. అని వెల్లడించారు రాష్ట్రంలో ఏ ప్రజావాణి లో మీ సమస్య పరిష్కారం కాకున్నా .. ఏ కలెక్టర్ దగ్గర మీ సమస్య పరిష్కారం కాకున్నా గాంధీ భవన్ రండి మీ సమస్యలు మేము పరిష్కారం చేస్తాం..ప్రజా సమస్యల పరిష్కారానికి గాంధీ భవన్ మంత్రులతో



ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్న పీసీసీ గారికి ,ముఖ్యమంత్రి కి ధన్యవాదాల నీ అన్నారు హామీలు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం హామీలు నెరవేరుతుంది..29 నుండి ఏరువాక పౌర్ణమి నుండి వ్యవసాయ కార్యక్రమాలు జరుగుతాయ నీ తెలిపారు విత్తనాల సరఫరా ,ఎరువుల పంపిణీ జరుగుతుంది..యూరియా పై కృత్రిమంగా ప్రజలకు ఆందోళన చెందేలా జరుగుతుంద నీ భారతదేశంలో రాష్ట్రాలకు ,కేంద్రాలకు వేరు వేరు జాబితాలు ఉండగా కొన్ని ఉమ్మడి అంశాలు ఉన్నాయి..ఎరువులకు సంబంధించి తయారీ ఉత్పత్తి సరఫరా కేంద్రం ది బాధ్యత..రాష్ట్రానికి సరిపడ మొత్తం యూరియా కేంద్రం పంపిణీ చేయాల నీ డిమాండ్ చేశారు ముడిసరుకు ,యూరియా తయారు అంతా కేంద్రం చూసుకుంటుంది..రాష్ట్రానికి ఎరువులు వచ్చిన రాకపోయినా బీజేపీ నాయకత్వం ది బాధ్యత . అని అన్నారు ముఖ్యమంత్రి గారు , మంత్రులు అనేక సార్లు తెలంగాణ కి అవసరమైన యూరియా సరఫరా చేయాలని అనేక సార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేశాం..ఎరువుల సరఫరా చేయకపోతే బిజెపి నాయకుల ఇళ్ల ముందు కూర్చుంటాం.. యూరియా సరఫరా కేంద్రం ది బాధ్యత.. అని తెలిపారు రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం లేదని,మిత్రపక్షం గా లేమని వివక్ష చూపుతున్నారు..యూరియా ఎరువులపై కేంద్రంలో ఏ మంత్రిని అయినా కలవడానికి సిద్ధంగా ఉన్నాం.. అని ఎరువుల తయారీ,కేటాయింపులు బాధ్యత కేంద్రం దే..ఎరువుల కేటాయింపులు లేకపోతే బరబర్ కేంద్రం తో కోట్లాడుతాం కల్తీ విత్తనాలు లేకుండా నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తున్నాం.. అని తెలిపారు దుష్ప్రచారం ద్వారా ఎరువుల సరఫరా లో రాష్ట్రాన్ని బధనం చేయాలని చూస్తున్నారు..రామగుండం ఎరువుల ఉత్పత్తి అయిన దానిని పూర్తి స్థాయిలో తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.. అని పేర్కొన్నారు ట్రాన్స్పోర్ట్ ట్రైన్ రాక్స్ షిప్పులు,రోడ్డు మార్గాల ద్వారా అనాడు సమన్వయం చేసుకున్నాం.. అని బీజేపీ ఎంపీలు ఎరువుల సరఫరా బాధ్యత స్వీకరించాలి..తెలంగాణ ఎరువులకు సంబంధించి సరఫరా విషయంలో బీజేపీ ది బాధ్యత. అని వెల్లడించారు

# మాదకద్రవ్యాల రహిత తెలంగాణకు సమష్టి కృషి

- **డ్రగ్ ఫ్రీ తెలంగాణే లక్ష్యం... గవర్నర్‌తో మంత్రి అడ్లూరి కీలక భేటీ"**
- **నషా ముక్త్ భారత్ అభియాన్, వృద్ధుల సంక్షేమం, దివ్యాంగుల సాధికారతపై**
- **గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక చర్చలు**

మాదకద్రవ్యాల నిర్మూలన, వృద్ధుల సంక్షేమం, దివ్యాంగులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారతకు సంబంధించిన పలు కీలక అంశాలపై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల గారితో షెడ్యూల్ కులాలు, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధులు ఊ ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం లోక్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.సమావేశంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం, రాష్ట్రంలో చేపడుతున్న మాదకద్రవ్యాల నిరోధక చర్యలు, యువతలో అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలపై మంత్రి గవర్నర్‌కు వివరించారు.
ఈ నెల 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు, యువజన చైతన్య కార్యక్రమాల వివరాలను



మంత్రి గవర్నర్‌కు తెలియజేశారు.
రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా గవర్నర్ గారిని మంత్రి ఆహ్వానించారు. అయితే జూన్ 26న ముందస్తు కార్యక్రమాల కారణంగా అందుబాటులో లేనందున, జూలై 2న వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు.
ఈ సందర్భంగా గవర్నర్ గారు రాష్ట్రంలో అమలవుతున్న నషా ముక్త్ భారత్ అభియాన్ పురోగతిని సమీక్షించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు శాఖ సమన్వయంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా వృద్ధుల సంక్షేమం, ఒంటరిగా జీవిస్తున్న సీనియర్ సిటిజన్ల సమస్యలు, "ప్రణామ్" డే కేర్ కేంద్రాల సేవలు, వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై కూడా చర్చ జరిగింది.దివ్యాంగుల సాధికారతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "బాల భరోసా", సహాయక పరికరాల పంపిణీ, స్వయం ఉపాధి పథకాలు, దివ్యాంగుల వసతి గృహాలు, ప్రత్యేక పాఠశాలల నిర్వహణ, విద్యా అవకాశాల విస్తరణ తదితర అంశాలపై మంత్రి గారు గవర్నర్‌కు వివరించారు.ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల కల్పన, ఆరోగ్య సేవల విస్తరణ వంటి అంశాలు కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి.సమాజంలోని అత్యంత బలహీన వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గవర్నర్ అభినందిస్తూ, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం, వృద్ధుల గౌరవప్రద జీవనం, దివ్యాంగులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారతకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, ఐఏఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ సంచాలకురాలు బి. శైలజ తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు 2026 ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష

- **బోనాలు 2026 ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న మైనారిటీల సంక్షేమ ఊ ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్**

మైనారిటీల సంక్షేమ మరియు ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి జనాబ్ మహ్మద్ అజారుద్దీన్ బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి అధ్యక్షతన నిర్వహించిన బోనాలు–2026 ఉత్సవాల ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సమావేశానికి పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక నాయకులు, స్థానిక నాయకులు, ఆలయ చైర్మన్లు, జిల్లా కమిషనర్లు, సీనియర్ పోలీసు అధికారులు వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తెలంగాణ బీజేపీ సి.వి. ఆనంద్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలంగాణ ఐఏఎస్ వి.సి. సజ్జనార్ గోవింద్ అరవింద్ తదితరులు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
సమావేశంలో మాట్లాడిన మంత్రి మహ్మద్ అజారుద్దీన్ గారు, తనను ఈ సమీక్ష సమావేశానికి ఆహ్వానించినందుకు నిర్వాహకులకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బోనాల మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.
బోనాలు కేవలం ఒక ఆధ్యాత్మిక పండుగ మాత్రమే కాకుండా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు సామాజిక సౌహార్దానికి ప్రతీక అని మంత్రి పేర్కొన్నారు.
ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యం, భద్రత సౌలభ్యానికి అన్ని శాఖలు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.
"బోనాల ఉత్సవాలను ఘనంగా మరియు ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాజిక నాయకులు ఆలయ కమిటీ సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రతి శాఖ సమన్వయంతో, అంకితభావంతో, ప్రజాసేవ దృక్పథంతో పనిచేసి భక్తులకు చిరస్మరణీయ అనుభూతిని అందించాలి" అని మంత్రి అన్నారు.
ఉత్సవాల సందర్భంగా ప్రజా భద్రత, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ట్రాఫిక్ నిర్వహణ, వైద్య సదుపాయాలు అత్యవసర సేవల ఏర్పాట్లలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.
అన్ని శాఖల మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని పేర్కొన్న మంత్రి, అధికారులు తమ విధులను నిజాయితీగా వృత్తి నైపుణ్యంతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
సమావేశంలో బోనాల ఉత్సవాల షెడ్యూల్, అంబారీ ఊరేగింపులు, భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, పారిశుద్ధ్య చర్యలు, వైద్య సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఇతర లాజిస్టిక్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.
ఉత్సవాల ప్రారంభమయ్యేలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.
హైదరాబాద్, సికింద్రాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాల్లో లక్షలాది మంది భక్తులకు బోనాలు–2026ను ఘనంగా, సురక్షితంగా మరియు ఆధ్యాత్మికంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు మరియు భాగస్వామ్య వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# హాస్టల్ వాష్‌రూమ్‌లో యువతి ప్రసవం

- **కిటికీ నుంచి శిశువు బయటకు విసిరివేత**
- **యువతని నీలోఫర్‌కు తరలించిన సిబ్బంది**

హైదరాబాద్,జూన్24 గోల్కొండ ప్రాంతంలో ఉన్న ఓ విద్యార్థినుల హాస్టల్‌లో ఓ విద్యార్థిని ప్రసవం తీవ్ర కలకలం రేపింది. హాస్టల్‌లో ఉంటున్న ఓ యువతి బాత్‌రూంలో ప్రసవించగా, అనంతరం నవజాత శిశువు మృతి చెందడం ఆందోళనకు గురిచేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, హాస్టల్‌లో నివసిస్తున్న యువతి అకస్మాత్తుగా బాత్‌రూంలో ప్రసవించింది. అనంతరం శిశువు మృతి చెందినట్లు గుర్తించారు. శిశువు వెంటిలేటర్ ప్రాంతం నుంచి కింద పడేయడంతో మరణించినట్లు అనుమానాలు



వ్యక్తమవుతున్నాయి. అయితే శిశువు మృతికి గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. ఘటనలో మరో ముఖ్యమైన అంశం యువతి గర్భవతి అనే విషయం హాస్టల్ సిబ్బందికి తెలియకపోవడం. హాస్టల్‌లోనే ఉంటున్న విద్యార్థిని గర్భవతి అయినప్పటికీ ఎవరూ గుర్తించలేకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. దీనిపై కూడా పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. యువతిని చికిత్స నిమిత్తం నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. మరోవైపు, శిశువు మృతదేహాన్ని పోలీసులు మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించే ఏర్పాట్లు చేశారు. ఘటనతో హాస్టల్‌లోని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. యువతి గర్భానికి, శిశువు మృతికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. కేసు దర్యాప్తులో భాగంగా యువతి బావ పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# రెవెన్యూ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి : రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్

- **భూ భారతి, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు**
- **మీ సేవ ధ్రువపత్రాలను 30 రోజుల్లోగా జారీ చేయాలి**
- **సాదా బైనామా దరఖాస్తులను జూలై 10 నాటికి పరిష్కరించాలి**

రెవెన్యూ సంబంధిత దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.
బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కొప్పుల వెంకట్ రెడ్డితో కలిసి రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ భారతి, ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు.కులం, ఆదాయం, నివాసం తదితర మీ సేవ ధ్రువపత్రాలను తప్పనిసరిగా 30 రోజులలోపు జారీ చేయాలని, ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచరాదని స్పష్టం చేశారు. 60 రోజులకుపైగా పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని ఆదేశించారు.సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి జూలై 10వ తేదీలోగా అన్ని అర్హ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేకంగా రెవెన్యూ అధికారులు సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాధాబైనామా దరఖాస్తులన్నింటినీ జూలై 5వ తేదీలోగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి, భూ భారతి, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని, పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణతో క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నాణ్యత, పారదర్శకత పాటించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, జిల్లాలోని తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధికారం పోయినా కేటీఆర్ కు అహంకారం మాత్రం పోలేదు :




**బల్మూర్ వెంకట్ విప్**

కాంగ్రెస్ నేతలు తలుచుకుంటే కేటీఆర్ రోడ్లపై తిరగలేర నీ అన్నారు కాంగ్రెస్ కార్యకర్తలను కేటీఆర్ బెదిరించడం సరికాదు.
బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే... అందుకే బీజేపీ నేతలపై బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం లేద నీ గతంలో చేసిన తప్పుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీ తో బీఆర్ఎస్ నేతల దోస్తీ.కేటీఆర్ అధికారులను, ప్రజలను బెదిరించడం ఆయన అహంకారానికి నిదర్శనం. అని సీఎంపై కేటీఆర్, హరీష్ రావు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.మెట్రో రైలు పై చాలా అబద్దాలు మాట్లాడుతున్నార నీ ఆగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై కావాలనే విషం చిమ్ము తున్నారు.గత ప్రభుత్వ హయంలో మెట్రో ను అసలు పట్టించు కోలేద నీ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు, వాళ్ల పాలనలో ప్రభుత్వ సంస్థలను అమ్మకానికి పెట్టాయి.ఇప్పుడు ప్రజా ప్రభుత్వం, ప్రైవేట్ లో ఉన్న మెట్రో ను ప్రభుత్వంలోకి తీసుకువచ్చారా నీ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే బీఆర్ఎస్, బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రజాపాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోంద నీ తెలిపారు కేసీఆర్ పోతే ఆయన సీటు కోసం కేటీఆర్, హరీష్ రావు ఇప్పటి నుంచే కొట్టుకుంటున్నారు,బిఆరఎస్ నేతలకు దమ్ముంటే అసెంబ్లీ వేదికగా చేసిన ఆరోపణలపై చర్చకు రావాల నీ ప్రధాన ప్రతిపక్షనేత సభకు వచ్చి వారు చేస్తున్న ఆరోపణలపై మాట్లాడాలి.ప్రతీ సమస్యపై, ప్రతీ పైసాపై చర్చించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంద నీ అన్నారు

# హెచ్ఎండీఏ మేడిపల్లి లేఅవుట్ ఈ-వేలానికి విశేష స్పందన; గరిష్ఠ బిడ్ చదరపు గజానికి 80,000

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) మేడిపల్లి లేఅవుట్‌లోని 68 నివాస ప్లాట్లకు నిర్వహించిన మూడో దశ ఈ-వేలం విజయవంతంగా పూర్తయింది. ఈ వేలానికి గృహ



కొనుగోలుదారులు మరియు పెట్టుబడిదారుల నుండి విశేష స్పందన లభించింది. హైదరాబాద్ నగరం మరియు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో బిడ్డర్లు పాల్గొనడం ద్వారా హెచ్ఎండీఏ అభివృద్ధి చేసిన లేఅవుట్లపై మార్కెట్ విశ్వాసం బలంగా ఉందని, అలాగే సక్రమ ప్రణాళికతో రూపొందించిన నివాస ప్రాజెక్టులపై డిమాండ్ పెరుగుతున్నదని స్పష్టమైంది.మొత్తం 68 ప్లాట్లలో 63 ప్లాట్లు వేలం ద్వారా విక్రయించబడ్డాయి. ఈ వేలంలో గరిష్టంగా చదరపు గజానికి ?80,000 బిడ్ లభించగా, సగటు బిడ్ ధర చదరపు గజానికి ?56,260గా నమోదైంది. దీని ద్వారా సుమారు ?120 కోట్ల ఆదాయం సమకూరింది. ఇది మేడిపల్లి ప్రాంత ఆకర్షణను మరింత స్పష్టం చేస్తోంది.ఈ ప్లాట్లకు అనేక బిడ్లు రావడంతో బిడ్డర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ విజయవంతమైన ఈ-వేలం హైదరాబాద్ తూర్పు అభివృద్ధి కారిడార్‌లో మరింత అభివృద్ధి మరియు పెట్టుబడులను వేగవంతం చేస్తుందని భావిస్తున్నారు.

## మోదీతో రామ్ చరణ్.. ఫొటోలు పంచుకున్న చిరంజీవి




రామ్ చరణ్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించడంపై అగ్రకథానాయకుడు చిరంజీవి ఆనందం వ్యక్తం చేశారు. మోదీతో చరణ్ కలిసున్న ఫొటోలను తాజాగా పంచుకున్న చిరు.. పుత్రుడు జన్మించినప్పుడు పుత్రోత్సాహం కలగదని, ప్రజలందరూ ఆ పుత్రుడిని ప్రశంసిస్తున్నప్పుడు కలుగుతుందని సుమతీ శతకంలోని పద్యాన్ని గుర్తుచేసుకున్నారు.“ఇటీవల జరిగిన రిపబ్లిక్ సమిట్ కార్యక్రమంలో రామ్ చరణ్‌ను 'న్యూ ఏజ్ మెగాస్టార్' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంబోధించడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. అలాంటి ప్రతిష్ఠాత్మక వేదికలపై చరణ్‌కు లభిస్తున్న గుర్తింపు, గౌరవం చూస్తుంటే ఒక తండ్రిగా గర్వంగా ఉంది. తన కృషి, అంకితభావం, నటనతో ప్రేక్షకుల అభిమానాన్ని మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా విశేషమైన గుర్తింపును కూడా సంపాదించుకోవడం నిజంగా సంతోషకరం. ఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా” అని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. తాజాగా జరిగిన 'పెద్ది' విజయోత్సవ వేడుకలోనూ రామ్‌చరణ్‌పై చిరంజీవి ప్రశంసలు కురిపించారు.

## కేవలం డబ్బు సంపాదించాలనే ఇండస్ట్రీకి వచ్చా.. కానీ: అక్షయ్ కుమార్

**బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన 35 ఏళ్ల సినీ కెరీర్‌లో అతిపెద్ద పశ్చాత్తాపాన్ని పంచుకున్నారు. 'వెల్‌కమ్ టు ది జంగిల్' విడుదలకు సిద్ధమవుతున్న వేళ.. ఇటీవల ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.**



“చిత్రపరిశ్రమలో 35 ఏళ్లు కొనసాగడం అంటే చాలా పెద్ద విషయం. ఎంతో మందిలో ఒక్కరికే ఆ అవకాశం వస్తుంది. నేను ఇంకో 40 ఏళ్లు పూర్తి చేసుకోవాలని కోరుకుంటున్నా. డబ్బు సంపాదించడం కోసమే పరిశ్రమకు వచ్చాను. కానీ, ఇప్పుడు మాత్రం నటన నాలో భాగమైపోయింది. చనిపోయే వరకూ నటిస్తూనే ఉండాలని కోరుకుంటున్నా. ఒకప్పుడు వరుసగా ఒకే జానర్ సినిమాల్లో నటించాను. వెనక్కి తిరిగి చూసుకుంటే విభిన్నంగా ఎంచుకోనందుకు నాపై నాకే కోపం వచ్చింది. యాక్షన్ పాత్రలు మాత్రమే చేస్తానని అందరూ అనుకున్నారు. దీంతో కొత్త కథలపై దృష్టిపెట్టా.. 'టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథ', 'ప్యాడ్ మ్యాన్' లాంటి విభిన్న చిత్రాలు చేశా. కొందరు ఏడాదికి ఒక సినిమా చాలు అంటారు. కానీ నేను ప్రతిరోజూ పనిచేయాలనుకుంటా. ఫలితం ఆశించకుండా ఏడాదికి కనీసం నాలుగు సినిమాలు చేయడం నా బాధ్యతగా భావిస్తున్నా” అని అక్షయ్ స్పష్టం చేశారు.అక్షయ్ నటించిన 'వెల్‌కమ్ టు ది జంగిల్' జూన్ 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'భూత్ బంగ్లా' తర్వాత ఈ ఏడాదిలో ఆయన నుంచి వస్తున్న రెండో చిత్రమిది. అహ్మద్ ఖాన్ దర్శకత్వం వహించిన ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో రవీనా టాండన్, దిశా పటానీ తదితరులు నటించారు.

## సమంత సత్తాను తక్కువగా అంచనా వేశారు: రాజ్ నిడిమోరు



సమంత ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'మా ఇంటి బంగారం' మంచి ఆదరణ సొంతం చేసుకుంటూ.. ఐదు రోజుల్లోనే రూ.50 కోట్లు సాధించింది. ఈ సినిమా విజయంపై సమంత భర్త రాజ్ నిడిమోరు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సమంత సత్తాను తక్కువగా అంచనా వేశారన్నారు.“మా ఇంటి బంగారం' విడుదలకు ముందు మా చిత్రబృందం ఇండస్ట్రీకి చెందిన ఒక వ్యక్తిని కలిసింది. సినిమాపై పబ్లిక్ టాక్ గురించి అడిగింది. ఆయన చెప్పిన దానికి మేం ఆశ్చర్యపోయాం. 'ఎవరూ ఏం మాట్లాడుకోవడం లేదు. అయినా.. మహిళా ప్రాధాన్యత చిత్రాలపై అంచనాలు ఉండవు. థియేటర్‌లోకి వచ్చాక బాగుంటే చూస్తారు.. లేదంటే లేదు' అని చెప్పారు. ఆ సమయంలో ఆయన మాటలు కఠినంగా అనిపించినా నిజమే కదా అనుకున్నాం. కానీ, మొదటి రోజు వసూళ్లు వచ్చాక మాకు ఒక విషయం అర్థమైంది. థియేటర్లకు జనాలను భారీగా తీసుకువచ్చే కెపాసిటీ సమంత కు ఉందని ఈ ఓపెనింగ్స్ మరోసారి గుర్తుచేశాయి” అని రాజ్ అన్నారు.

## నేను మాట్లాడినా.. మాట్లాడకపోయినా తప్పే: రజనీకాంత్




వేదికపై మాట్లాడాలంటే ప్రస్తుతం తాను సంకోచిస్తున్నట్లు అగ్ర కథానాయకుడు రజనీకాంత్ చెప్పారు. ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. రజనీకాంత్ ప్రధాన పాత్రలో అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో ఓ సినిమా రానున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. కమల్ హాసన్ నిర్మాతగా వ్యవహరిస్తోన్న ఈ సినిమాలో సిమ్రాన్, రాశిఖన్నా కథానాయికలుగా కనిపించనున్నారు. నేడు ఈ సినిమా టైటిల్ రివీల్ ఈవెంట్‌ను నిర్వహించారు. 'ధర్మన్' (Dharman) పేరును ఖరారు చేశారు.

### చాలా కాలం తర్వాత అర్థమైంది..

ఈ కార్యక్రమంలో రజనీకాంత్ (Rajinikanth) మాట్లాడుతూ.. “వేదికపైకి పిలవగానే మాట్లాడటానికి ప్రస్తుతం సంకోచిస్తున్నాను. నేను ఏం మాట్లాడినా.. అదో సమస్య అవుతోంది. అది నాతో పాటు ఇతరులకూ ఇబ్బంది కలిగిస్తోంది. మాట్లాడకపోతే.. ఎందుకు మాట్లాడటం లేదని అడుగుతారు. మాట్లాడితే, ఇప్పుడే ఎందుకని అంటారు. మౌనంగా ఉండొచ్చు కదా అని మరికొందరు సూచిస్తారు. మనల్ని ఇష్టపడని వారికి మనం ఏం చేసినా నచ్చదని.. ఇవన్నీ విన్నాక నాకు అర్థమైంది” అని అన్నారు.

### అందుకే నలుగురు దర్శకులను మార్చాం..

ఈ ప్రాజెక్ట్‌కు అశ్వత్ మారిముత్తు నాలుగో దర్శకుడని రజనీకాంత్ తెలిపారు. దీని వెనక కారణాన్ని వివరించారు. “మొదట ఈ ప్రాజెక్ట్‌ను దర్శకుడు రవికుమార్‌తో చేయాలనుకున్నాం. కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. తర్వాత సుందర్‌ని ఎంపిక చేశాం. ఆయనకు ఇతర ప్రాజెక్టులు ఉండడంతో వైదొలిగారు. ఆ తర్వాత శిబి చక్రవర్తిని ఖరారు చేశాం. ఆయన మాకు వేరే కథ వినిపించారు. చివరకు అశ్వత్‌తో సినిమాను ఖరారు చేశాం” అని వెల్లడించారు.

### వేపచెట్టు కింద కూర్చున్న మేం..: కమల్ హాసన్

ఈ కార్యక్రమంలో కమల్ హాసన్ (Kamal Haasan) మాట్లాడుతూ.. రజనీతో కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. “ఒకప్పుడు ఏవీఎం స్టూడియోలోని వేప చెట్టు కింద కూర్చున్న ఇద్దరు యువకులు ఇంత దూరం ప్రయాణించడం గర్వంగా ఉంది. మేం విజయం సాధిస్తామని కచ్చితంగా నమ్మి ముందుకు సాగాం. కానీ ఈ స్థాయిలో అగ్రకథానాయకులుగా మారతాం అని ఊహించలేదు. సాధారణంగా, సినిమా పనుల్లో హీరో రిలాక్స్‌డ్‌గా ఉంటే, నిర్మాత హడావుడి చేస్తారు. కానీ ఈ ప్రాజెక్ట్‌లో మాత్రం రజనీకాంత్ ఎవరినీ నిద్రపోనివ్వడం లేదు. ప్రకటించిన నాటి నుంచి ఆయన అందరికీ ఫోన్ చేసి, తాను కమల్ హాసన్ నిర్మాణంలో నటిస్తున్నానని చెబుతూనే ఉన్నారు” అని కమల్ సరదాగా చెప్పారు.

### రజనీ చెప్పిన మాట అదే..: అశ్వత్ మారిముత్తు

ఈ సినిమా ప్రకటించగానే రజనీకాంత్ తనకు ఓ వాయిస్ నోట్ పంపారని దర్శకుడు తెలిపారు. మనం ఎలా అయినా కచ్చితంగా హిట్ కొట్టాలని చెప్పారన్నారు. “ఒక స్టార్ హీరో నిర్మిస్తున్న సినిమాలో మరో స్టార్ హీరో నటిస్తున్నారు. చరిత్రలో గుర్తుండిపోయే సినిమా ఇది. ఈ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. ఇందులో 8 పాటలు ఉంటాయి. అన్నీ భిన్నంగా అనిపిస్తాయి” అని తెలిపారు.

## రామ్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో కొత్త సినిమా!



డెస్క్: రామ్ పోతినేని ప్రధాన పాత్రలో నటిస్తూ తొలిసారి మెగా ఫోన్ చేపట్టి తెరకెక్కిస్తున్న చిత్రం 'చరాపో23'(వర్కింగ్ టైటిల్). రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై కృష్ణ పోతినేని నిర్మాణంలో ఈ సినిమాను భారీ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రామ్ కెరీర్లోనే అత్యధికంగా దాదాపు రూ. 100 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మించనున్నట్లు తెలుస్తోంది.అత్యున్నత సాంకేతిక విలువలతో, ఓ విభిన్న నేపథ్యంలో తెరకెక్కించనున్న ఈ సినిమా కోసం జాతీయ స్థాయిలో పేరుగాంచిన టెక్నీషియన్లను ఎంపిక చేసుకున్నారు. జాతీయ అవార్డు గ్రహీత అయిన తిరు ఈ సినిమాకు ఛాయాగ్రాహకుడిగా ఉన్నారు. ఈ చిత్రంలో పోరాట ఘట్టాలకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందట. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేలా ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ పీటర్ హెయిన్ నేతృత్వంలో వాటిని చిత్రీకరించనున్నారు. అనుభవజ్ఞుడైన ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్.ప్రకాశ్ ఈ సినిమా కోసం హైదరాబాద్ శివారులో పలు సెట్లను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం.

## ఎట్టకేలకు 'సర్దార్ 2' రిలీజ్ డేట్ వచ్చేసింది..



విజయవంతమైన 'సర్దార్' సినిమాకి కొనసాగింపుగా కథానాయకుడు కార్తి.. దర్శకుడు పీఎస్ మిత్రన్ కాంబోలో రూపొందిన చిత్రం 'సర్దార్ 2'. ఎన్నో నెలలుగా ఈ సినిమా విడుదల తేదీ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ విడుదల తేదీని టీమ్ ప్రకటించింది. సెప్టెంబర్ 10న దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపింది.గతేడాది జూన్‌లోనే ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ఎట్టకేలకు రిలీజ్ డేట్ రావడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొదటి భాగం హిట్ కావడంతో 'సర్దార్ 2'పై అంచనాలు నెలకొన్నాయి. కార్తికి జోడీగా మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ కనిపించనున్న ఈ సినిమాలో ఎస్‌జే సూర్య 'బ్లాక్ డాగర్' పాత్రలో పవర్‌ఫుల్ విలన్‌గా నటించారు.

# అక్రమ బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలి

## డా. షేక్ మహబూబ్ వలి డిమాండ్



**మార్కాపురం, జూన్ 24 (జన సముద్రం న్యూస్)**

తర్లపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలో అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి డిమాండ్ చేశారు.

గ్రామంలో కొందరు వ్యక్తులు సుమారు రూ. 3.50 లక్షలకు బెల్ట్ షాపును ఏర్పాటు చేసి అక్రమంగా మద్యం విక్రయాలు సాగిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని పొదిలి ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, పరిశీలన అనంతరం కూడా బెల్ట్ షాపు యథావిధిగా కొనసాగుతుండడం విచారకరమన్నారు.

త్వరలో జరగనున్న తుమ్మలచెరువు పీర్ల పండుగకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తారని, అలాంటి ఆధ్యాత్మిక వాతావరణంలో అక్రమ మద్యం విక్రయాలు జరగడం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు.

అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వారిపై, వారికి సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తుమ్మలచెరువుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్న అనధికారిక బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వాన్ని డా. మహబూబ్ వలి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ పార్టీ తరపున, అలాగే వరల్డ్ హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ కమిషన్ భారతదేశ ఉపాధ్యక్షుడిగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రిత్విక కార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో నూతన టాటా టియాగో & టాటా టియాగో ఈవి వాహనాల ఘన ఆవిష్కరణ

**అనంతపురం, ,జనసముద్రం న్యూస్ ,జూన్ 24, 2026:**




అనంతపురంలోని రిత్విక కార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో టాటా మోటార్స్ నూతన టాటా టియాగో మరియు టాటా టియాగో ఈవి వాహనాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తుపాకుల శ్రీధర్ రెడ్డి , జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ప్రపూర్ణ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ప్రాంతీయ రవాణా అధికారి (ఆర్టీవో) శ్రీ సురేష్ నాయుడు హాజరై నూతన వాహనాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తుపాకుల శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ, "టాటా మోటార్స్ వినియోగదారుల భద్రత, సౌకర్యం మరియు నాణ్యతకు ఎల్లప్పుడూ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోంది. నూతన టాటా టియాగో మరియు టాటా టియాగో ఈవి వాహనాలు ఆధునిక సాంకేతికతతో పాటు అత్యుత్తమ పనితీరును అందిస్తాయి" అని తెలిపారు.

జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ప్రపూర్ణ రెడ్డి గారు మాట్లాడుతూ, "వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక వాహనాలను అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఈవీ వాహనాల వినియోగాన్ని మరింత ప్రోత్సహించడం మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

నూతన టాటా టియాగో మరియు టాటా టియాగో ఈవి మోడళ్లు ఆకర్షణీయమైన డిజైన్, అధునాతన ఫీచర్లు, మెరుగైన భద్రతా ప్రమాణాలు, ఇంధన పొదుపు మరియు అత్యుత్తమ డ్రైవింగ్ అనుభూతి ప్రారంభ ధర 4.69 లక్షలతో వినియోగదారులను ఆకట్టుకోనున్నాయి.

ఈ కార్యక్రమానికి వాహన ప్రియులు, వినియోగదారులు, వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు మరియు మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరైనారు .

# మాచర్ల నియోజకవర్గ బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

## కూటమి ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన నవులూరి శివారెడ్డి



నవులూరి శివారెడ్డి, అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూన్ 25;**

ఏపీ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన జాబితాలో మాచర్ల నియోజకవర్గానికి ఒక మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయం ఏర్పాటు చేయటం ఎంతో సంతోషించదగ్గ విషయం అని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు.

ఈ నిర్ణయం తో ఏపీ లో బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసినట్టేనని శివారెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి, వెనుకబడిన మాచర్ల నియోజకవర్గంలో వెనుకబడిన తరగతుల వారి కోసం విద్యాలయం ఏర్పాటుకు ప్రాధాన్యత ఇచ్చిన సీఎం చంద్రబాబు కి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి శివారెడ్డి మిక్కిలి కృతజ్ఞతలు తెలియజేశారు.


# విద్యతోనే సామాజీక చైతన్యం..!

- రూ.9 కోట్లతో నిర్మించిన విద్యా భవనాల ప్రారంభోత్సవం..!
- ముఖ్య అతిదులుగా ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 24**



విద్యతోనే సామాజీక చైతన్య వస్తుందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. బుధవారం కారంపూడి మండలం కేంద్రంలోని రూ.6 కోట్లతో గిరిజన సంక్షేమ,రూ. 1.55 కోట్లతో కస్తూర్బా గాంధీ పాఠశాలల నందు నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు, వసతి గృహ అదనపు గదులను ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. అనంతరం దుర్గి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల నందు రూ. 1.51 కోట్లతో నూతనంగా నిర్మించిన అదనపు వసతి గృహ గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. విద్యాలయాల్లో అదనపు గదులు, మౌలిక వసతులు కల్పన, నాణ్యమైన విద్య విషయంలో మంత్రి నారా లోకేష్ పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంలో చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వివరించారు. పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరికీ తల్లికివందనంపథకాన్నివర్తింప చేస్తున్నామని వెల్లడించారు. రానున్న రోజులు విద్య వ్యవస్థలో అనేక సంస్కరణలను ప్రజలు చూస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాతీయ సంపద పవన్ కళ్యాణ్

- పవన్ కళ్యాణ్‌పై కుల రాజకీయాలు మానుకోవాలి
- పవన్ కళ్యాణ్ కులాలకు అతీతంగా అందరికీ అవకాశాలు కల్పిస్తున్నారు
- దుగ్గిశెట్టి సుజయ్ బాబు
- వైసీపీ కుల విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శ




**నెల్లూరు, జూన్ 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై కుల ముద్ర వేయాలని వైసీపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని జనసేన సీనియర్ నాయకుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు అన్నారు.

నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పవన్ కళ్యాణ్ ఒక కులానికి చెందిన నాయకుడు కాదని, ఆయన ఒక సిద్ధాంతం, ఒక వ్యవస్థ అని అన్నారు. యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతోనే పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆయన నాయకత్వానికి ఆకర్షితులై అన్ని వర్గాలకు చెందిన ప్రజలు జనసేనలో చేరుతున్నారని తెలిపారు.

పవన్ కళ్యాణ్ కులాలకు అతీతంగా నాయకులను ప్రోత్సహిస్తున్నారని, తాను ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినైనా నెల్లూరు నగర అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఘనత పవన్ కళ్యాణ్‌కే దక్కుతుందని చెప్పారు. పార్టీలో వివిధ కులాలకు చెందిన నాయకులకు సముచిత స్థానం కల్పిస్తూ సామాజిక న్యాయాన్ని పాటిస్తున్నారని అన్నారు.పవన్ కళ్యాణ్ కాపు సామాజిక వర్గానికి ఏమీ చేయలేదని విమర్శించడం విడ్డూరమని, ఆయనను కులాలకు పరిమితం చేయాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కుల విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.అసెంబ్లీలో వైసీపీకి కేవలం 11 సీట్లు- ఉన్నప్పటికీ, పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న శాఖల పనితీరుపై ఎలాంటి అవినీతి ఆరోపణలు చేయలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు.

ఆయన పరిపాలన పారదర్శకంగా సాగుతోందని చెప్పారు.పవన్ కళ్యాణ్ జాతీయ సంపదలాంటి నాయకుడని, భగత్‌సింగ్‌లోని ఆవేశం, చంద్రశేఖర్ ఆజాద్‌లోని తెగింపు ఆయనలో కనిపిస్తాయని కొనియాడారు. భారతదేశంలో ఎక్కడి నుంచైనా ప్రజల ఆదరణతో గెలిచే సత్తా పవన్ కళ్యాణ్‌కు ఉందని, అయితే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం పులివెందుల దాటి ప్రజాదరణ పొందలేరని విమర్శించారు.పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే జనసేన శ్రేణులు సహించబోవని హెచ్చరించారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని నెల్లూరు జిల్లాలో మరింత బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ,నల్లిశెట్టి శ్రీధర్ , చప్పిడి శ్రీనివాసులు రెడ్డి ,షేక్ అలియా, నాగిశెట్టి మురళి , శనివారపు అజయ్ బాబు ,బిల్ల ఉదయ్ కిరణ్, బండి అనిల్ రాయల్ ఆముదాల సుమంత్, పెడదా ఆనందరావు , మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఇరవై ఏళ్లను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ రూపకల్పన

- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి
- స్టేక్ హోల్డర్ మీటింగ్ లో అధికారులకు కీలక ఆదేశాలు
- 2200 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో మాస్టర్ ప్లాన్ మొదటి దశలో 23 మండలాలకు గాను మూడు మండలాలకు స్టేక్ హోల్డర్స్ మీటింగ్ నిర్వహణ

**నెల్లూరు, జూన్ 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



రాబోయే 20 ఏళ్ళను దృష్టిలో పెట్టుకుని నుడా ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాలలో అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆర్వీ అసోసియేట్ ఆధ్వర్యంలో స్టేక్ హోల్డర్ మీటింగ్ జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైస్ చైర్మన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

2200 కిలోమీటర్ల విస్తీర్ణానికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు నుడా చైర్మన్ దృష్టికి అధికారులు తీసుకొచ్చారు.

ఈ సందర్భంగా నుడా చైర్మన్ మాట్లాడుతూ, తొలి దశలో 23 మండలాలకు గాను మూడు మండలాలకుస్టేట్‌హోల్డర్స్ మీటింగ్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేల సూచనలు సలహాలు తీసుకొని ఫైనల్ ప్లాన్ ను రూపొందిస్తామన్నారు . మాస్టర్ ప్లాన్ లో భాగంగా రహదారులు పరిరక్షించాల్సిన ప్రాంతాలు జల వనరులు నివాస ప్రాంతాలు వాణిజ్య మరియు వ్యాపార ప్రాంతాలకు సంబంధించిన మ్యాప్ ను రూపొందించామన్నారు. భవిష్యత్తులో పెరిగే జనాభాను వారి వసతులను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ రూపొందించామని వెల్లడించారు. మాస్టర్ ప్లాన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో ముఖ్యమైన అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక అధికారులు తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. నెల్లూరు రూరల్ తో పాటు బుచ్చిరెడ్డిపాలెం కావలి మండలాల పై ప్రధాన దృష్టి పెట్టామన్నారు. ఈ సమావేశంలో నుడా అధికారులు పాల్గొన్నారు.

# 1/70 చట్టంపై ఎంపీ, ఎమ్మెల్యేలు, మాజీల మౌనం దేనికి సంకేతం:భారత్ఆదివాసీపార్టీ

**జిల్లా ఇంచార్జి ,జనసముద్రం న్యూస్ ,తేది జూన్ 24**



అల్లూరి జిల్లా పాడేరు 1/70 భూబదాలయింపు నిషేధ చట్టంపై తాజా ఎంపీ, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రుల మౌనం దేనికి సంకేతమని భారత్ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ప్రశ్నించారు.1/70 చట్టం సవరణ చేయాలని 1700 మంది గిరిజనేతరులు సుప్రీంకోర్టులో కేసు వేస్తే ఆదివాసీ ప్రజల చేత,ఆదివాసీ ప్రజల కొరకు ఎన్నుకోబడిన అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం తప్పా,అరకు ఎంపీ గుమ్మతనుజరాణితోసహామిగతాఎమ్మెల్యేలకుగానీ,ఎమ్మెల్సీకి గానీ, మాజీ మంత్రులకు గానీ,మాజీ ఎమ్మెల్యేలకు గానీ, జెడ్పీ తాజా,మాజీ చైర్ పర్సన్ లకు గానీ,ఎస్టీ కమీషన్ కు గానీ,అధికార కూటమి ప్రభుత్వంలో ఉన్న నామినేట్ పోస్టులలో ఉన్న వారికిగానీ, ఆదివాసీ మేధావులకు గానీ పట్టదా, ఇదేమైనా చిన్న విషయం లాగా ఉందా,గతంలో సుప్రీంకోర్టు జిఓ నెంబర్ 3 ని రద్దు చేసింది. జిఓ నెంబర్ 3 పోవడంతో ఎంత నష్టం జరిగిందో అందరికి తెలిసిందే కదా, ఇప్పుడు 1/70 భూబదాలయింపు నిషేధ చట్టం సవరణ మీద దాడి జరుగుతుంటే నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహారించడం ఎంత దుర్మార్గం.మీరు ఆదివాసీ ప్రజాప్రతినిధులు అన్న విషయం గుర్తు పెట్టుకొండి.అధికారం ఉంటేనే రాజకీయం కాదు, అధికారం ఉన్న లేకున్నా, ప్రజల పక్షం నిలబడటమే నిజమైనా రాజకీయం.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంతం నుండి పెద్దగా ఉండి ఆదివాసీల సమస్యలకు పరిష్కారం చూడవలసిన అరకు ఎంపీ గుమ్మ తనుజరాణి ఇప్పటి వరకు 1/70 చట్టం పై మాట్లాడలేదు. 1/70 చట్టం, బాక్సైట్ లపై మాట్లాడ వద్దని ఎవరైనా సలహా ఇచ్చారా,గతంలో కొత్తపల్లి గీత ఎంపీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు అరకు పార్లమెంట్ ప్రాంతం నుండి కొంతమంది ఆదివాసీ మేధావులను ఢిల్లీ తీసికెళ్ళి కేంద్ర మంత్రుల ముందర బాక్సైట్ కు వ్యతిరేకంగా మాట్లాడించిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుత అరకు ఎంపీ ఈ విషయంలో ముందు ఉండి 1/70 చట్టం, బాక్సైట్ మైనింగ్ వంటి వాటికీ వ్యతిరేకంగా

రాష్ట్రపతి, ప్రధానమంత్రులతో మాట్లాడాలి.

మేధావులను, అఖిలపక్షం నాయకులను ఢిల్లీ తీసికెళ్ళి కేంద్ర పెద్దలతో చర్చలు జరిపించవలసిన బాధ్యత తీసుకోవాలి. ఎమ్మెల్యేలు,మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు,మాజీ మంత్రులు, అధికార కూటమిలో చైర్మన్లుగా, డైరెక్టర్లుగా, మిగతా పదవులలో ఉన్నవారు, గతంలో పదవులలో ఉన్నవారు, తాజాలు, మాజీలు అందరు కలిసి సమావేశాలు ఏర్పాటు చేసి గిరిజన సలహా మండలిలో తీర్మానం చేయించడం, పీసా తీర్మానాలు చేపించడం,1/70 చట్టం పై సుప్రీంకోర్టులో ఉన్న కేసులో ఇంప్లీడ్ అవ్వడం, ఇంప్లీడ్ అవ్వడానికి ఆర్థిక సహాయం చేయడం చేయాలి, అంతే కాని రోమ్ నగరం తగలబడిపోతుందంటే నీరో చక్రవర్తి పిడేలు వాయించేటట్లు ఉండొద్దని, గొంతులేని ఆదివాసీల పక్షాన గొంతుకలౌవుదామని, వారిని మోసం చేసే మోసగాళ్ళుగా కాకూడదని హితవు పలికారు.

# రీ సర్వే పేరుతో పేదల భూములు అయోమయం

**జనసముద్రం న్యూస్ 24/6/2026**



సత్యసాయి జిల్లా ఆమడగూరు మండలంలో 10 గ్రామ పంచాయతీలో పేదల భూములు అసైన్డ్ భూములు కావడంతో ఎస్సీ ఎస్టీ మైనార్టీ భూములు అసైన్డ్ భూములు కావడంతో ప్రభుత్వం భూ పంపిణీకార్యక్రమం చేపడుతుంది డి పట్టాలు పాసుబుక్కులు మంజూరు చేస్తుంది కానీ దాదాపు 40 సంవత్సరాలు నుండి భూమి దున్ని పంట పెట్టుకుంటూ పేదల పిల్లలను చదివించుకుంటూ వారి ఆరోగ్యాలను కాపాడుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటారుఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద రైతులు వారికి ఏదైనా ఆస్తి ఉందంటే ఆ అసైన్డ్ భూమి అని ఆవేదన వ్యక్తపరిచారు అసైన్డ్ భూములను కొంతమంది భూమి ఉన్న భూస్వాములు పెద్దరైతులేభూములు అసైన్డ్ భూములు డి పట్టాలు పట్టాదారపాస్ పుస్తకాలు చేసుకుంటున్నారు ఇప్పటికైనా రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లోకి వెళ్లి అసలైన లబ్ధిదారులను గుర్తించి భూమి పైన అనుభవంలో ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో ఆ పేద రైతుకే అసైన్డ్ భూమిని వారికి పట్టాదర్ పాస్ బుక్ చేయాలని ఆర్ సి పి మున్నా గారు మాట్లాడారు గ్రామాల్లో కొంతమంది పెత్తందారులు భూములను అనువములో ఉన్న రైతులకు మాయమాటలు చెప్పి ఉన్న భూములు కూడా కాజేస్తున్నారు ఇటువంటి తప్పుడు ప్రక్రియను రెవెన్యూ అధికారులు సహకరించరాదని ఆర్ సి పి వారు తెలియజేశారు అసైన్డ్ పట్టా ఫారం భూములను కొంతమంది అధికారులతో స్నేహపూర్వకంగా ఉండి ఆన్లైన్ చేసుకోవడం జరిగింది అలాంటి వాటిని మండల తాసిల్దార్ మారుతీ ప్రకాష్ దృష్టికి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి మున్నా గారి ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ విషయం పైన తాసిల్దార్ వీటిని అతి తక్కువ కాలంలోనే పరిష్కరించే మార్గంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఆర్సిబి ఇన్చార్జి మున్నా మాట్లాడుతూ భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు భూ పంపిణీ జరుగుతుంది కానీ అదే భూమిని కొంతమందిరెవెన్యూఅధికారులతో స్నేహపూర్వకంగా ఉండి పేదల భూములను భూమి ఉన్న రైతులే పుణ్యభూమి కూడా ఆన్లైన్ చేసుకుంటున్నారు కావున వీటి పైన రెవెన్యూ డిపార్ట్మెంట్ తక్షణమే చర్యలు తీసుకొని ఎవరైతే భూమి దున్నే సాగు చేసుకుంటున్నారు వారి పేరుతోనే డి పట్టా ఫారం మంజూరు చేయాలని అనుభవంలో లేని రైతులకు డిపట్టాల్ మంజూరు చేశారు వాటిని వెంటనే రద్దుపరిచి అసలైన లబ్ధిదారులకు న్యాయం చేస్తారని మండల తాసిల్దార్ ప్రకాష్ కు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ సి పి ఇన్చార్జ్ ఉన్న మండల కార్యదర్శి శీన భూమి కోల్పోయిన రైతులు పాల్గొన్నారు

# 1/70 చట్ట పరిరక్షణపై రాష్ట్ర స్థాయి చర్చా వేదికకు సన్నాహాలు



జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది జూన్ 24

అల్లూరి జిల్లా కొయ్యూరు గిరిజనుల భూ హక్కుల పరిరక్షణకు కీలకమైన 1/70 చట్టాన్ని సవరించాలని కొందరు గిరిజనేతరులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో గిరిజన సంఘాలు అప్రమత్తమయ్యాయి.

ఈ అంశంపై చర్చించేందుకు జూన్ 21న విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీలో గల గిరిజన భవన్‌లో అత్యవసర సమావేశం నిర్వహించారు.

సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నర్లు, కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖలకు అఫిడవిట్లు దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో సమస్య తీవ్రతపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యోగ, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలను ఒకే వేదికపైకి తీసుకురావాలని నిర్ణయించారు.ఈ మేరకు జూలై 5(ఆదివారం )2026న విశాఖపట్నంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చర్చా వేదిక నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి గిరిజన ప్రతినిధులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకోనున్నారు.అలాగే ప్రతి కుటుంబం నుంచి నలుగురు ప్రతినిధుల పేర్లను ఒకటి రెండు రోజుల్లో అందజేయాలని నిర్వాహకులు కోరారు. ఆసక్తి గల కుటుంబ సభ్యులు కూడా తమ పేర్లను వెంటనే నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని సమావేశంలో పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు.

# అనుమతులు లేకుండానే బిల్డింగ్ నిర్మాణం
## నోటీసులకే పరిమితమైన అధికారులు




(రాజుపాలెం)(. జన సముద్రం) (నాయక్ )

రాజుపాలెం మండలం చౌటపాపాయపాలెం గ్రామ పరిధిలో ప్రధాన రహదారి పక్కన ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా బిల్లింగ్ నిర్మిస్తున్నారు ఎలాంటి అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మాణం జరుగుతున్న దాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఇదిగో చర్యలంటూ నెలలుగా సాగదీస్తున్న గమనార్ధం సత్తెనపల్లి పిడుగురాళ్ల హైవే పక్కన బిల్డింగ్ నిర్మాణం జరుగుతున్న పంచాయతీ సెక్రటరీ గాని సంబంధిత అధికారులు గానీ దానిని ఆపకపోవడం ఇందులో అధికారులు పాత్ర కూడా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి అసలు నాలా కన్వర్షన్ ఫీజు పంచాయితీ రావలసిన సొమ్ము ను ఇవ్వకుండా బిల్డింగ్ నిర్మాణం చేస్తున్నారు అధికారులు మాత్రం నోటీసులు ఇస్తున్నాం బిల్డింగ్ నిర్మాణా పనులకు పంచాయతీ నుండి ఎటువంటి అనుమతి తీసుకోలేదు వారికి నోటీసులు ఇచ్చి బ్యానర్ పెట్టామని అంటున్నారు కానీ పంచాయతీ అధికారులు బయటికి వెళ్ళంగానే ఆ బ్యానర్ తీసేస్తున్న ఏమి చేయని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారని అందులో మతలాబు ఏమిటి అని స్థానిక ప్రజలలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి బిల్డింగ్ కన్స్ట్రక్షన్ మొదల నుండి అయిపోయే వరకు అధికారులకు నోటీసులు ఇవ్వటమేనా ఇంకా ఏమన్నా చేస్తారా అని ప్రశ్న ప్రజలలో కలుగుతుంది

**నోటీసులతోనే సరా**

కొద్ది నెలల క్రితం పర్మిషన్ లేకుండా బిల్డింగ్ కడుతున్నారని పంచాయతీ కార్యదర్శి తెలియజేస్తే కార్యదర్శి క్షేత్రస్థాయిలో పరిశీలించి పంచాయతీ నుండి పర్మిషన్ తీసుకోలేదని బిల్డింగ్ యాజమానికి నోటీసులు జారీ చేసినట్టు తెలియజేస్తున్నాము అని నోటీసులు జారీ చేసిన బిల్డింగ్ అభిమాని తన పని తను చేసుకోవడం గమనార్ధం?? ఇదంతా అధికారులకు తెలిసిన చర్యలు తీసుకోకపోవడం విశేషం

**కార్యదర్శి వివరణ**

పంచాయతీ కార్యదర్శి సిహెచ్ చౌరమ్మ ను వివరణ అడుగగా బిల్డింగ్ అక్రమ నిర్మాణం పై గతంలో బిల్లింగ్ యజమానికి నోటీస్ లు అంద చేయడం జరిగిందని పర్మిషన్లు తీసుకునే వరకు ఎటువంటి పనులు నిర్వహించొద్దని తెలియజేశామన్నారు అయినా వారు పనులు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని మళ్లీ ఒకసారి నోటీస్ ఇచ్చి పై అధికారులకు తెలియజేస్తామని ఆమె వివరణ ఇచ్చారు

# రైతన్న మీకోసం వారోత్సవాలు






అర్ధవీడు, జూన్ 24 (జన సముద్రం న్యూస్)

అర్ధవీడు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈ నెల 22 నుంచి 27 వరకు "రైతన్న మీకోసం" వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి జి. శివగంగ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం మోహిద్దినపురం, పెద్ద కందుకూరు గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఆయన పాల్గొని రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అన్నదాత సుఖీభవ, పీఎం-కిసాన్ పథకాల లబ్ధిదారులతో సంభాషించి, ఇంకా ప్రయోజనాలు పొందని రైతుల వివరాలు సేకరించారు. అలాగే ఎల్‌నినో ప్రభావం, పంటల నిర్వహణ, యూరియా, డీఏపీ ఎరువుల వినియోగం, కొనుగోలు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఏఏ అస్మత్, విహెచ్ఏ రంగనాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కోటనెమలిపురి ఎస్సీ కాలనీలో ఆరోగ్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస




(జనసముద్రం )(నాయక్ )(రాజుపాలెం)

మండలం కోటనెమలిపురి ఎస్సీ కాలనీలో పై అధికారుల శ్రీ డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు గారి ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి వేసవి కాలంలో వృద్ధులు గర్భిణీ స్త్రీలు పిల్లలు సీజనల్ వ్యాధుల, నీరసం నుంచి తప్పించుకోవడానికి ప్రతిరోజూ 3-4లీటర్ల నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలి. పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు.

తరచుగా నీరు తాగాలి, నిమ్మరసం, కొబ్బరి నీరు, సబ్జనీరు రాగి జావా సంకటి మజ్జిగ మరియు ఒక గ్లాస్ నీటిలో నిమ్మకాయ రసం చిటికెడు ఉప్పు కొంచెం కండ చక్కెర కలుపుకొని త్రాగవలెను వారందరికీ వైద్య శిబిరం నిర్వహించే ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు రమాదేవి చిన్న దానము మార్తమ్మ ఎస్ రామారావు గ్రామస్తులు ఆయుష్ సిబ్బంది ఎస్ లక్ష్మీనారాయణ కాంపౌండర్ మొదలగు వారు పాల్గొన్నారు

# వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకర్లు చేయూతనివ్వాలి

- రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





నెల్లూరు, జూన్ 24: జనసముద్రం జిల్లా ప్రతినిధి.

వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి బ్యాంకర్లు మరింత చొరవ చూపాలని, రైతులకు విరివిగా రుణాలు అందించి వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సూచించారు.

బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన జిల్లాస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు.

గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై చేపట్టిన చర్యలను లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ మేనేజర్ మణిశేఖర్ కలెక్టర్‌కు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశుసంవర్ధక, మత్స్య, కోళ్ల పరిశ్రమల వంటి వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించేలా బ్యాంకులు రుణాల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

రైతులఅవసరాలనుదృష్టిలోఉంచుకుని దరఖాస్తులను అనవసరంగా తిరస్కరించకుండా, అర్హులైన ఎక్కువ మందికిరుణాలుఅందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి బ్యాంకు ప్రతినెల కనీసం 12 మంది లబ్ధిదారులకు వ్యవసాయ అనుబంధ రంగాల్లో రుణాలు మంజూరు చేసే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు.

వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతుల ఖర్చులు తగ్గి, వ్యవసాయం మరింత సులభతరం అవుతుందని పేర్కొన్న కలెక్టర్, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, డ్రోన్‌లు తదితర పరికరాల కొనుగోలుకు బ్యాంకులు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డుల జారీని వేగవంతం చేసి రైతులకు పంట రుణాలు సకాలంలో అందించాలని సూచించారు.

మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులకు అందిస్తున్న పడవల కొనుగోలుకు కూడా రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో బ్యాంకర్లు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

గిరిజనులు అధికంగా నివసించే గ్రామ పంచాయతీల్లో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరించేందుకు కొత్త శాఖల ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ, పీఎంఈజీపీ, ముద్ర తదితర పథకాల కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను ఆదేశించారు.

జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న వ్యవసాయ ఎక్స్‌పో-రుణమేళాలో అన్ని బ్యాంకులు చురుకుగా పాల్గొని, తమ బ్యాంకుల్లో అమలవుతున్న పథకాల వివరాలను రైతులకు తెలియజేసి, అవసరమైన రుణ సదుపాయాలు కల్పించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ మణిశేఖర్, నాబార్డ్ డీడీఎం బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవేణి, పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ నాయక్, మత్స్యశాఖ అధికారి చాంద్ బాషా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బెల్టు షాపులలో ప్రతి మద్యం బాటిల్ పై రూ.30 నుండి రూ.60 అదనపు దోపిడీ

- ఆధారాలతో సహా నిరూపిస్తా.
- అక్రమ వసూళ్లు ఆపే వరకు బ్లాక్ షర్ట్'తోనే నిరసన.
- ఎమ్మెల్యే,అమిలినేని, సురేంద్రబాబుకు వాటా లేకుంటే అక్రమ వసూళ్లు ఆపాలి.
- మాజీ ఎంపీ, తలారి, రంగయ్య సవాల్.



కుందుర్పి /అనంతపురం, జూన్ 24, జనసముద్రం న్యూస్ :

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బెల్ట్ షాపుల నిర్వాహకులు ప్రతి మద్యం బాటిల్ పైన బహిరంగంగా రూ.30 నుండి రూ.60 వరకు అక్రమంగా అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని , అనంతపురం ,మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం, వై,యస్,ఆర్,సిపి, సమన్వయకర్త, తలారి, రంగయ్య తీవ్రంగా ధ్వజమెత్తారు యం,ఆర్,పి, రేటు కంటే అదనంగా జరుగుతున్న ఈ దోపిడీని తాను ఆధారాలతో సహా నిరూపించడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన సవాల్ విసిరారు.

అనంతపురం కలెక్టరేట్ లో మాజీ మంత్రివర్యులు, సాకే శైలజానాథ్ తో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ అక్రమ వసూళ్లను తగ్గించేంత వరకు తాను 'బ్లాక్ షర్ట్' ,నల్ల చొక్కా ధరించి నిరసన తెలుపుతానని ప్రకటించారు.

ఈ అక్రమ దందాకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, అమిలినేని ,సురేంద్రబాబే పూర్తి బాధ్యత వహించాలని రంగయ్య డిమాండ్ చేశారు.

ఈ నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతుంటే ఎమ్మెల్యే ఎందుకు మౌనంగా ఉన్నారని సూటిగా ప్రశ్నించారు.

తక్షణమే ఈ అక్రమ వసూళ్లను ఆపాలని, లేనిపక్షంలోఈదోపిడీలోఎమ్మెల్యే,అమిలినేని,సురేంద్ర బాబుకు కూడా నేరుగా భాగస్వామ్యం ఉందని తాము బలంగా నమ్ముతున్నామని ఘాటుగా వ్యాఖ్యానించారు.

ఒకవైపు రైతులకు పండిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించలేక చేతులెత్తేసిన ప్రభుత్వం, మరోవైపు బెల్ట్ షాపుల ద్వారా సామాన్య ప్రజలను నిలువునా దోచుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే సురేంద్రబాబు ఇప్పటికైనా స్పందించి ఈ అక్రమ వసూళ్లను అరికట్టాలని, లేకపోతే ప్రజల మద్దతుతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తలారి రంగయ్య హెచ్చరించారు.

# చిన్నకొత్తపల్లి పాఠశాలకు మళ్లీ వెలుగులు

- 6, 7 , 8 తరగతుల నిర్వహణకు అనుమతి
- ఫలించిన అధికారుల ప్రజాప్రతినిధుల- గ్రామ ప్రజల సమిష్టి కృషి
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి, రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజు, డీఈఓ షంషుద్దీన్‌కు గ్రామస్తుల పాలాభిషేకం



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ జూన్ 24:

ఎన్నో రోజులుగా గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురుచూస్తున్న శుభవార్త బుధవారం చిన్నకొత్తపల్లికి చేరింది.

పాఠశాలల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రాథమిక పాఠశాలగా మారిన చిన్నకొత్తపల్లి పాఠశాలకు తిరిగి 6,7 , 8తరగతుల నిర్వహణకు విద్యాశాఖ అనుమతి మంజూరు చేసినట్లు సమాచారంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. అదనపు తరగతుల రాకతో ఇద్దరు అదనపు టీచర్లు పాఠశాలకు రానున్నారు. విద్యార్థుల సంఖ్య అనుకున్న స్థాయి కన్నా ఎక్కువగా పెరిగితే అదనంగా మరో ఇద్దరు వచ్చే అవకాశం ఉంది.

గత ఏడాది పాఠశాల హోదా మార్పుతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. గ్రామంలోనే ఉన్నత తరగతుల విద్య అందుబాటులో లేకపోవడం వల్ల చిన్నారులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు అనేకసార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో పాటు నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టారు.

**దగ్గరుండి పర్యవేక్షించిన ఎమ్మెల్సీ, ఇన్‌చార్జి**

ఈ అంశాన్ని ప్రజాప్రతినిధుల స్థాయిలో ముందుకు తీసుకెళ్లడంలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి విశేషంగా కృషి చేసినట్లు తెలుస్తోంది. జిల్లా విద్యాశాఖ అధికారి మరియు జిల్లా కలెక్టర్లతో నిరంతర సంప్రదింపులు జరిపారు. విజయవాడ స్థాయిలో సంబంధిత ఉన్నత అధికారులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ సమస్య పరిష్కారానికికృషి చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. అలాగే రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్‌రాజు కూడా పాఠశాల అప్‌గ్రేడ్ అంశాన్ని ప్రత్యేకంగాపర్యవేక్షిస్తూ అధికారులతో సంప్రదింపులు జరిపారని గ్రామస్తులు తెలిపారు. గ్రామీణ విద్యాభివృద్ధికి ఆయన చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.

**డీఈఓ చొరవతో పరిష్కారం**

ఈ సమస్య పరిష్కారంలో జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ కీలక పాత్ర పోషించినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గతంలో గ్రామానికి వచ్చి ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ఆయన ప్రత్యేక చొరవ చూపారని, అవసరమైన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించి ప్రక్రియ వేగవంతం చేశారని తెలిపారు. పరిపాలనా పరమైన అడ్డంకులను అధిగమిస్తూ పాఠశాలకు మళ్లీ 6, 7 , 8తరగతుల అనుమతి వచ్చేలా కృషి చేశారని గ్రామస్తులు కొనియాడుతున్నారు.

**బొబ్బిలి రాయుడు నిరంతర ప్రయత్నాలు**

చిన్నకొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు ఈ అంశంలో మొదటి నుంచీ పట్టుదలతో వ్యవహరించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామ ప్రజల ఆకాంక్షలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేయడం, పాఠశాల సమస్యపై నిరంతరం ఫాలోఅప్ చేయడం ద్వారా అనుమతి సాధించడంలో ప్రధాన పాత్ర పోషించారని పేర్కొన్నారు.గ్రామ ప్రజల తరఫున పలుమార్లు అధికారులను కలుసుకుని సమస్య తీవ్రతను వివరించడం, పాఠశాల అవసరాన్ని నొక్కిచెప్పడం వల్లే సానుకూల నిర్ణయం వెలువడిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

**గ్రామంలో హర్షాతిరేకాలు**

6, 7, 8 తరగతుల అనుమతి వార్త వెలువడడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ నిర్ణయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాల పరిరక్షణకు ఇది మంచి ఉదాహరణగా నిలుస్తుందని, భవిష్యత్తులో పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

**కృతజ్ఞతల వెల్లువ - పాలాభిషేకం**

పాఠశాలకు 6, 7,8 తరగతుల అనుమతి రావడంపై గ్రామస్తులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్‌రాజు,జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ తదితరులకు కృతజ్ఞతా పూర్వకముగా పాలాభిషేకం నిర్వహించారు. గ్రామ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్పందించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

మధు ,రాణి ,వెంకటేష్ ,శ్రీను ,తాళ్లపాక సుబ్బయ్య, నడిపెయ్య ,నాగజ్యోతి ,రెడ్డమ్మ అంగన్వాడి టీచర్ నిర్మల, సుభాషిని, మహాలక్ష్మి ,సుప్రజ, రాధమ్మ, రామసుబ్బమ్మ , లత ,సుధామణి, చైతన్య తదితరులు పాల్గొన్నారు

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో రాజకీయ పార్టీల ప్రతినిధులు

## చురుగ్గా భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు, జూన్ 24: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకుగా భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు.

బుధవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లను తొలగించడం, ఓటరు జాబితాను మరింతపారదర్శకంగా,ఖచ్చితంగారూపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ విజయవంతం కావడంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

బూత్ స్థాయిలో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలిస్తూ, అర్హులైన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం మరింత వేగవంతంగా, సమర్థవంతంగా జరిగేందుకు ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుని సహకరించాలని సూచించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత కీలకమైన అంశమని, రాజకీయ పార్టీల ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎన్నికల సంఘం చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ విజయ్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు షేక్ రసూల్, శ్రీనివాసులు,బాలసుధాకర్, శ్రీరామ్, కోటేశ్వరరావు , ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

# సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి

**నెల్లూరు, జూన్ 24: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్2026ను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి స్వచ్ఛమైన గ్రామాలు, పట్టణాల నిర్మాణానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.

బుధవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్2026పై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమంజిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులకు నిబంధనల అమలుపై పలు సూచనలు చేశారు.

ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని ప్రజల్లో అలవాటు చేయాలని, ప్రతి గ్రామం, పట్టణంలో డోర్ టు డోర్ చెత్త సేకరణను తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలన్నింటినీ వినియోగంలోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్) చైర్మన్ కృష్ణయ్య మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలను క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. అధికారులు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని, స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ పట్టణాల లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని,పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని సూచించారు. అలాగే చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ నిషేధ నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చట్టం ప్రకారం జరిమానాలు విధించాలని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత లక్ష్యాలు సాధ్యమవుతాయని, ప్రతి ఒక్కరూ వ్యర్థాల నిర్వహణలో తమ బాధ్యతను గుర్తించి సహకరించాలని అధికారులు కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర,కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ప్రభుత్వ శాఖ, స్థానిక సంస్థ, ప్రజలు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు. స్వచ్ఛతను ప్రజా ఉద్యమంగా మార్చి గ్రామాలు, పట్టణాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎస్ ఇ అశోక్ కుమార్, ఏఈ జనార్దన్, వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయాన్ని పోరాడి సాధించాం..!

**- సద్వినియోగపర్చుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే..!**
**-విద్యాభివృద్ధితోనే ఫ్యాక్షన్ అంతం..!**
**-కేంద్రీయ విద్యాలయం ప్రారంభోత్సవంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి**



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 25:**

అన్నిరకాలుగావెనకబడిన మాచర్ల నియోజకవర్గానికి కేంద్రీయ విద్యాలయం తీసుకురావడానికి ఎంతో పోరాడాల్సి వచ్చిందని, తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లలను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపి, సద్వినియోగపరుచుకోవాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సూచించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయం తరగతులను ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి,జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు మాట్లాడుతూ.. వచ్చే ఏడాది నాటికి శాశ్వత భవనాల్లో కేంద్రీయ విద్యాలయం తరగతులను ప్రారంభిస్తామని చెప్పారు. ఇప్పటికే భవనాల నిర్మాణానికి రూ. 25 కోట్ల నిధులు, ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. భవనాల నిర్మాణాలు తర్వాత అన్ని రకాల మౌలిక వసతులతో ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధనలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. క్వాలిటీ విద్య అందించడమే కేంద్రీయ విద్యాలయం లక్ష్యమని ఆయన వెల్లడించారు.

**విద్యాభివృద్ధితోనే ఫ్యాక్షన్ అంతం..!**

విద్యాభివృద్ధితోనే ఫ్యాక్షన్ అంతమొందుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. అన్నివిధాలుగావెనుకబడినమాచర్లనియోజకవర్గానికి కేంద్రీయ విద్యాలయం ఒక వరం అని చెప్పారు. అవిద్యతోనే ఈ ప్రాంతం ఆర్థిక వెనుకబాటుకు కారణమని, విద్యాభివృద్ధికి, సాగు,తాగునీరు అందించేందుకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అహర్నిశలు పాటు పడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరికపూడిశెలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి,పూర్తి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. మాచర్లలో 250 మందితో బిసి బాలికల వసతి గృహం ఏర్పాటుకు మంత్రి సవితమ్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని.., త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆధార్ నమోదు వేగవంతం చేసేందుకు ప్రత్యేక కేంద్రాలు







**చింతపల్లి, జూన్ 24 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

విద్యార్థుల ఆధార్ నమోదు బయోమెట్రిక్ అప్‌డేట్‌లు మరియు ఆధార్‌లోని వివరాల సవరణల కోసం చింతపల్లి మండలంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి నిరుడు అంజయ్య తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఆధార్ సేవలను సులభతరం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ,**

మండలంలోని అన్ని ప్రభుత్వ, కస్తూర్బా మరియు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేట్‌లు, వివరాల సవరణలను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు ఆధార్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని చెప్పారు.

ఆధార్ లేని విద్యార్థులు కొత్తగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఆధార్ కలిగి ఉన్న 5 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు అవసరమైన ధ్రువ పత్రాలతో తమ పిల్లలను సంబంధిత కేంద్రాలకు తీసుకువచ్చి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.

మండలంలోని ప్రతి విద్యార్థికి ఆధార్ నమోదు పూర్తి చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్య అధికారి నిరుడు అంజయ్య తో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు వాసవి, జిల్లా కోఆర్డినేటర్ కడెం దయాకర్, ఆధార్ ఆపరేటర్లు రసికా శ్రీశైలం, కొప్పుల వెంకటేష్, తేడ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు నేడు 6గంటల అంతరాయం



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.24.**

మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు గురువారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.బి.శ్రీనివాసరరావు బుధవారం తెలిపారు. మండలంలోని కౌతవరం సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులతో పాటు చెట్ల తొలగింపు పనుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని కూరాడ, శేరీ దగ్గుమిల్లి, సింగలూరు, విన్నకోట, సుబ్బిచెరువు, జేమ్స్‌పేట, చింతలగుంట, కట్టవానిచెరువు, తాడిచర్ల, పురిటిపాడు, చినగొన్నూరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని చెప్పారు. కావున గృహ, వాణిజ్య, ఆక్వా, వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా ఈఈ శ్రీనివాసరరావు కోరారు.

# ఘనంగా 'స్వచ్ఛ పథం' కార్యక్రమం నిర్వహణ






**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.24.**

మండలంలోని 22గ్రామ పంచాయితీల పరిధిలో 'స్వచ్ఛ పథం' కార్యక్రమాన్ని బుధవారం విస్తతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, డిప్యూటీ ఎంపీడీఓ జి.ఎస్.ఎస్.అంజనాదేవి పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

గుడ్లవల్లేరు గ్రామంలోని వార్ఫ్ రోడ్డులోని గడియారపు స్థంభం నుండి లంకమాలపల్లి వరకు నిర్వహించిన స్వచ్ఛ పథం కార్యక్రమంలో ఇమ్రాన్, అంజనాదేవి ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్, పారిశుధ్య కార్మికులు మరియు ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు.

మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఎండీఓ ఇమ్రాన్ ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత అధికారులకు తగు మార్గదర్శకాలు జారీ చేశారు. డిప్యూటీ ఎంపీడీ అంజనాదేవి కార్యక్రమాల అమలును సమన్వయం చేస్తూ గ్రామాలలో పరిశుభ్రత కార్యక్రమాలు సమర్థవంతంగా జరిగేలా పర్యవేక్షించారు. స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్




**జనసముద్రం న్యూస్ అవనిగడ్డ నియోజవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.24.**

కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు వేద పండితులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.

అనంతరం నాగపుట్ట వద్ద పాలుపోసి శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు మంత్రి నారా లోకేష్ ను ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ వల్లభనేని బాలశౌరి, మండలి విప్ పంచుమర్తి అనూరాధ, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, భాష్యం ప్రవీణ్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, బోడె ప్రసాద్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్, జోనల్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థినికి ఘనంగా సత్కారం



**దొనకొండ జూన్ 24 జనసముద్రం న్యూస్ :**

మండలంలోని మల్లంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇటీవల పదవ తరగతిలో 577 మార్కులు సాధించిన బల్లగిరి శ్రీలక్ష్మి ని దర్శి నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షులు మల్లంపేట వైయస్సార్ సిపి నాయకులు కాలూరి అజయ్ రమణ శాలువ తో ఘనంగా సత్కరించారు. తన సొంత డబ్బు 10,000 రూపాయలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో దొనకొండ మండల ఎంఈఓ 2 వి.వి రామాంజనేయులు ప్రధానోపాధ్యాయులు ఆనంద కుమార్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫైలేరియా బాధితులకు ఎం.ఎం. కిట్ల పంపిణీ



**మొగల్తూరు, జూన్ 24 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**


పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలో గుర్తించిన మొత్తం 28 మంది ఫైలేరియా బాధితులకు బుధవారం ఎం.ఎం. కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె. లక్ష్మీపార్వతి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి నియంత్రణకు రోగులు వైద్యుల సూచనలను పాటించాలని, అందజేసిన కిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ జి. హేనా, డాక్టర్ విజయ భాను, భాస్కరరావు, శ్రీనివాస్ తదితర వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫైలేరియా బాధితుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

# డోకిపర్రు వేంకటేశ్వరుడికి తండోపతండాలుగా భక్తకోటి.

- కోరిన కోర్కెలు తీర్చే వెంకన్నగా అనతికాలంలోనే ప్రసిద్ధి...
- భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానానికి నానాటికీ పెరుగుతున్న భక్తకోటి...
- కాలినడకన మొక్కులు తీర్చుకునేందుకు వస్తున్న భక్తులు...
- అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరుని దేవస్థాన 11వ వార్షికోత్సవాలు...





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం. ప్రతినిధి. సుబ్రమణ్యం. జూన్.24.**

భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తున్న ఆ వేంకటేశ్వరుని సన్నిధికి తండోపతండాలుగా భక్తులు అధికసంఖ్యలో విచ్చేస్తున్నారు. అదే గుడ్లవల్లేరు మండలంలోని డోకిపర్రులోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం.

ఈ దేవస్థానం 11వ వార్షికోత్సవాలను రెండు రోజులుగా నిర్వహించుకుంటోంది. తమ కోరికలు తీరటంతో డోకిపర్రు వెంకన్నకు తమ తమ మొక్కుబడులను తీర్చుకుంటున్నామని భక్తులు విశ్వసిస్తున్నారు. అదే విశ్వాసంగా చెప్పటంతో ఆ నోట...ఆ నోట స్వామివారి మహత్యం తెలుసుకున్న మిగిలిన భక్తులు కూడా దేవస్థానానికి తెలుగు రాష్ట్రాల నుంచి వస్తున్నారు.

భక్తుల విశ్వాసాన్ని చూరగొంటున్న ఈ ఆలయం దినదినప్రవర్ధమానమవుతోంది. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేతలు, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు డోకిపర్రును సకల వసతులతో తీర్చి దిద్దారు. ఆ దంపతుల ద్వారానే గ్రామంలో నిర్మించిన ఈ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా మరొక వైకుంఠంగా ఎన్నో వ్యయప్రయాసలకోర్చి రూపొందించారు. ఈ పుణ్య క్షేత్రాన్ని భక్తులు మరొక లోకల్ తిరుపతిగా కూడా భక్తితో పిలుస్తుంటారు. తమ స్వగ్రామం డోకిపర్రులో ఇలాంటి గుడిని నిర్మించటం మెయిల్ కుటుంబం ఎంతో అదష్టంగా భావిస్తుంది. స్వామివారి దేవస్థాన ప్రాంగణంలో ఆలయాల సమూహానికి మూడేళ్ల పాటు జీవం పోసేందుకు చేయి తిరిగిన కళాకారులు శ్రమించారు. ఇంకా స్వామివారి దేవస్థాన ప్రాంగణంలో వేయి కాళ్ల మండపం వంటి అభివద్ధికి సంబంధించిన కట్టడాలు జరుగుతూనే ఉన్నాయి.

**దశావతారాలతో ఎన్నో విశేషాలయాలు...**

శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో లక్ష్మీదేవి, విఘ్నేశ్వరుడు, గరుడ, ఆంజనేయ స్వామివార్ల ఆలయాలను నిర్మాణం చేశారు. మత్స్యావతారం, కూర్మావతరం, వరాహమూర్తి, కష్ణుడు, రాముడు, వామనుడు, నరసింహస్వామి, కల్కి, పరుశురాముడు, బలరామ దేవతా అవతార మూర్తులు ఇక్కడున్న ఉపాలయాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. గ్రామంలో ఈ సంయుక్త ఆలయాలను రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. విద్య, వైద్య, పారిశ్రామిక, సినీ, రాజకీయ రంగాలకు చెందిన ఎందరో స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేస్తున్నారు.

**మళ్లీ మళ్లీ రావాలని ఉంది...**

శ్రీనివాసరరావు(పునాదిపాడు భక్తుడు)

డోకిపర్రు శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి మళ్లీ మళ్లీ రావాలని అనిపిస్తోంది. ఇక్కడి గుడి పెద్ద తిరుపతి వలె చాలా బాగుంది. అన్నదానంలో తింటే...ఇంట్లో భోజనాల కంటే చాలా బాగున్నాయి. మెయింటినెన్స్ సూపర్‌గా ఉంది. ఎన్నిసార్లు వచ్చినా...తనవి తీరక...మళ్లీ మళ్లీ రావాలని కోరికగా ఉంది.

**పెద్ద తిరుపతి వైభవమే ఇక్కడుంది...**

సత్యనారాయణ(రాజమండ్రి భక్తుడు)

పెద్ద తిరుపతి వైభవమే ఇక్కడ డోకిపర్రులో గోచరిస్తోంది. పెద్ద తిరుపతి, చిన్న తిరుపతి, వాడపల్లి, డోకిపర్రులో ఉన్న ఆ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుడు నాలుగు దిక్కుల్లో ఉన్నాడన్నంతగా డోకిపర్రు గుడి ఉంది. మరొక సారి మా ఫ్యామిలీతో వచ్చే అదష్టాన్ని ఆ వేంకటేశ్వరుడు ఇవ్వాలని కోరుకున్నాను.

**వెంకన్నసన్నిధిలోపనులుఅనుకుంటే... జరుగుతాయంతే...**

కష్ణకుమారి(ఎలకుర్రు భక్తురాలు)

డోకిపర్రు వేంకటేశ్వరుని ఎదుట నిలబడి మన మనసులో ఏ పనులు అనుకుంటే ఆ పనులు వెంటనే జరిగిపోతాయి. అందుకే కాలినడకన మా ఊరి నుంచి మేమంతా వచ్చాం. మేము వచ్చినట్లే ఇంకా దూర ప్రాంతాల నుంచి భక్తులు నడిచి వస్తున్నారు. స్వామివారి ఆశీర్వాదంతో భక్తులు అనుకున్న పనులన్నీ అవుతున్నాయి.

**గుడి అందాలు...చూడతరమా...**

వీర నరసింహ చౌదరి(పాలకొల్లు భక్తుడు)

డోకిపర్రు శ్రీ వేంకటేశ్వరుని దేవస్థాన అందాలు చూడాలంటే రెండు కళ్లూ చాలవు. గుడి చుట్టూ తిరుపతిలో వలె ఎత్తయిన గోపురాలు, అందమైన కొలను, అన్నసమారాధన భవనాలు కలవు. కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు కొత్తగా ఏర్పాటు చేసిన మండపాల అందాల్ని చూసేటపుడు కళ్లు తిప్పుకోలేము.

: స్వామివారి ఉత్సవ మూర్తులు
: పూజలు చేస్తున్న కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు
: వేంకటేశ్వరుని ఊరేగింపులో సేవ చేసుకుంటున్న భక్తులు
: అన్నసమారాధన నిర్వహిస్తున్న నిర్వాహకులు పురిటిపాటి వీరారెడ్డి
: కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు
: క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న కష్ణారెడ్డి, సుబ్బారెడ్డి దంపతులు
: విద్యుద్దీపాలతో స్వామివారి దేవస్థానం
: దూర ప్రాంతాల నుంచి వెంకన్న దర్శనానికి కాలినడకన వచ్చిన భుక్తులు
: వివరిస్తున్న భక్తులు శ్రీనివాసరరావు
: సత్యనారాయణ
: కష్ణకుమారి
: వీర నరసింహ చౌదరి
: స్వామివారిని దర్శించుకుంటున్న అశేష భక్తజనం
: క్యూలైనుల్లో బారులు తీరిన భక్తులు




# హస్తకళల తయారీపై అవగాహన




**మొగల్తూరు జూన్ 24 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

చేతి వృత్తుల తయారీపై అవగాహన, వినియోగంపై ప్రతీ విద్యార్థి అవగాహన కల్పించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వర్ధమాన రవి శంకర్ సర్కార్ కోరారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కమీషనర్ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక పెన్మత్స రంగరాజా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్లాస్టిక్ వినియోగం తగ్గించి జాళీ ఉత్పత్తులు, హస్తకళల ఉత్పత్తులపై అవగాహన కల్పించుకుని వాటిని వినియోగించాలన్నారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులకు హస్తకళల ఉత్పత్తులపై ప్రదర్శన నిర్వహించి విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ. అయ్యప్ప నాయుడు, క్రాఫ్ట్ టీచర్ కె.శాంతి, ఉషశ్రీ, హేనా రత్నం, హస్తకళల అభివృద్ధి కేంద్రం డైరక్టర్ డి.సందీప్, క్లస్టర్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యంగులను గుర్తించాలి






**మొగల్తూరు జూన్ 24 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులను గుర్తించి సముచిత ప్రాధాన్యత కల్పించాలని ఎంఈవో శ్యామ్యూల్ జాన్ సూచించారు. స్థానిక కుక్కలవారితోటలోని భవిత కేంద్రంలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రతీ బుధవారం ఫిజియోథెరపీ నిర్వహించాలనివిద్యార్థుల తల్లితండ్రులు సహకరించాలని కోరారు. ఈసందర్భంగా. అలిమ్ కో వారి ఆద్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్స్, రొలైటర్స్ కిట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.అమోజ్, ఐ ఈ ఆర్ టి విటి శ్రీనివాసరావు, హెచ్ఎం కె. జానకి, కె.రోజ్ లిన్ ఐఈడిఎస్ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!

## మౌలిక వసతులను ప్రారంభించిన ఎంపీ లావు,ఎమ్మెల్యే జూలకంటి






**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, జూన్ 25;**

పేద ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. బుధవారం మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రూ. 27 లక్షల నిధులతో నిర్మించిన పేషంట్స్ వెయిటింగ్ రూమ్, పార్కింగ్, అంబులెన్స్ షెడ్స్,బయో మెడికల్ వేస్ట్ రూమ్స్ వంటి నిర్మాణాలను ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. అనంతరం స్థానిక వినాయకునిగుట్టపై రూ.77 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు భూమిపూజ చేసి,శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారి 23వ వార్షికోత్సవం






**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 24 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్ళమ్మ వారి దేవాలయంలో అమ్మవారి 23వ వార్షికోత్సవ వేడుకలు బుధవారంతో అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారికి విశేష ద్రవ్య సహిత పంచామృతాభిషేకాలు కన్నుల పండువగా జరిగాయి. అనంతరం అర్చకులు మూలవర్లకు అత్యంత పవిత్రంగా శ్రీ చక్రార్చనను నిర్వహించారు. హోమ కార్యక్రమాలు, పూర్ణాహుతితో ఈ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చక బృందం, పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులతో కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram